ANN తెలుగు

Follow: @ANNTELUGU

15-10-2025

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 310 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



# ఏపీలో మరో చరిత్ర

## ఏపీ రూపురేఖలు మార్చనున్న గూగుల్

1.33 లక్షల కోట్ల పెట్టుబడికి చారిత్రాత్మక ఒప్పందం

అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గూగుల్ కేంద్రం

ప్రపంచాన్ని కనెక్ట్ చేసేలా సముద్రగర్భ కేబుల్ నెట్‌వర్క్

ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో చారిత్రక ఒప్పందం

హాజరైన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్

**ఢిల్లీ, మహా :** ఏపీ రాష్ట్ర రూపురేఖలను మార్చే ఓ చరిత్రాత్మక ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఏకంగా 15 బిలియన్ డాలర్లు (సుమారు రూ.1,33,000 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అమెరికా వెలుపల గూగుల్ నిర్మించబోయే అతిపెద్ద ఏఐ కేంద్రం ఇదే కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ఒప్పందంపై ఢిల్లీలోని తాజ్ మాన్‌సింగ్ హోటల్‌లో ఏపీ ప్రభుత్వం, గూగుల్ ప్రతినిధులు సంతకాలు చేశారు.

మిగతా 2లో

**మంత్రులు-మాటలు**



### జూబ్లీహిల్స్ లో ఎన్ని ఓట్లతో ఓడిపోతున్నారు

- కిషన్ రెడ్డిపై రాజాసింగ్ సెటైర్లు
- మీరు ఓడిపోతే ముఖం ఎలా చూపిస్తారు

02



### కారుకు పంక్చర్.. ఇక పనికి రాదు

- చిల్లర రాజకీయాలు మానుకోండి.. మంత్రులం కలిసే ఉన్నాం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

02



### ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

- జూబ్లీహిల్స్ ప్రచారంలో మీనాక్షి నటరాజన్

02

SRI GOLD
TRUSTED GOLD BUYERS

బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,25,400 |
| 22 క్యారెట్ | 1,14,950 |
| సిల్వర్ (కేజీ) | 1,85,000 |




## కవిత సంచలన నిర్ణయం

- రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేయనున్న ఎమ్మెల్సీ
- ఈ నెల చివరి వారంలో ప్రారంభం కానున్న యాత్ర
- అన్ని జిల్లాల మీదుగా యాత్ర కొనసాగేలా ప్రణాళిక
- తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా యాత్ర చేయాలని ప్లాన్

02




# జూబ్లీ హీట్

## హోరాహోరీగా ప్రచారం

### కన్నీళ్ళ చుట్టూ.. రాజకీయ కాక

రంగంలోకి మంత్రులు.. నవీన్ యాదవ్ గెలుపుకు ప్రచారం

స్పీడు పెంచిన బీఆర్ఎస్.. రంగంలోకి కేసీఆర్

బీఫారం అందజేత.. నేతలకు దిశానిర్దేశం

ఇంకా అభ్యర్థిఎంపిక దగ్గరే ఆగిపోయిన బీజేపీ

**హైదరాబాద్, మహా**

జూబ్లీహిల్స్ బైపోల్ లో గెలుపుకోసం ప్రధాన రాజకీయపార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, కాంగ్రెస్ ప్రచారంలో దూసుకుపోతోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని గెలుచుకోవాలన్న పట్టుదలతో ఉంది. మరోవైపు బీఆర్ఎస్ ముందుగానే అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలో దూకుడుమీదుంది. మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థి మాగంటి సునీతకు బిఫారం ఇవ్వడంతో పాటు రూ.40లక్షల నగదు పార్టీ పరంగా అందజేశారు. ఇప్పటికే కేటీఆర్, హరీష్ రావులు పలుమార్లు సమావేశాలు నిర్వహించగా, మంగళవారం మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ

మిగతా 2లో

### బీఆర్ఎస్ అభ్యర్థికి షాక్

- మాగంటి సునీత, అక్షరపై కేసు నమోదు
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ ఆరోపణలు
- కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

వివరాలు 2లో

### జూబ్లీహిల్స్ దెబ్బకి గూబ గుయ్యిమనాలి

- కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా ఆధారరహితం
- ఉప ఎన్నికలో మీ పార్టీ చిరునామా గల్లంతవుతుంది: పొన్నం ప్రభాకర్

02

# చెంప పగుల్తది.. బట్టలూడదీసి కొడ్త

## బీజేపీ స్టేట్ చీఫ్ ముందే బూతుపురాణం

మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని వర్సెస్ గోమాస శ్రీనివాస్



**మంచిర్యాల, మహా :** బీజేపీ నేతల బూతుపురాణానికి స్టేట్ చీఫ్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. బీజేపీ స్టేట్ చీఫ్ రామచంద్రరావు ముందే ఆ పార్టీ ముఖ్య నేతలు బూతుపురాణం అందుకున్నారు. మంచిర్యాల జిల్లా వేమన పల్లి మండలం నీల్వాయి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న బీజేపీ నేత మధుకర్ కుటుంబా న్ని పరామర్శించేందుకు రాంచందర్ రావు వెళ్లారు. ఆయన పర్యటన సందర్భంగా బీజేపీ పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్ ఇన్ చార్జి గోమాస శ్రీనివాస్, మాజీ ఎంపీ వెంకటేశ్ నేత కాని ని అరేయ్ వెంకటేశ్ అంటూ సంబోధించారు.

మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై తగ్గేదెలే..

గట్టిగా వాదనలు వినిపించాలని అభిషేక్ మను సింఘ్వీని కోరాం

హైకోర్టు తీర్పు బాధాకరం.. సుప్రీంలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

02



# చెంప పగులుద్ది.. బట్టలూడదీసి కొడ్త

**బీజేపీ స్టేట్ చీఫ్ ముందే బూతుపురాణం**

మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని వర్సెస్ గోమాస శ్రీనివాస్

(మొదటిపేజీ తరువాయి)

దీంతో వెంటనే రియాక్టయిన వెంకటేశ్ అరేయ్ అంటే చెంప పగుల్తది.. అని సీరియస్ అయ్యారు. దానికి గోమాస శ్రీ నివాస్ బట్టలూడదీసి కొడ్తా అంటూ వెంకటేశ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకటేశ్ నేతకాని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్ వైపు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా.. అందరూ కలిసి ఆయన భుజాలపై చేతులు వేసి కూ ర్చోబెట్టారు. రాంచందర్ రావు సమక్షంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది. నేతల మధ్య జరిగిన ఈ మాటల యుద్ధానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎంతటి నేతలైనా మీడియా ముందు నోరు జారితే చర్యలు తప్పవు అని రామచందర్ రావు ప్రకటించిన మరుసటి రోజు ఆయన కళ్ళముందే ఇద్దరు ముఖ్యనేతలు బూతుపురాణం అందుకున్న తీరు సంచలనంగా మారింది.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

**జూబ్లిహిల్స్ ప్రచారంలో మీనాక్షి నటరాజన్**

**హైదరాబాద్, మహా :** సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పనిచేస్తున్నారని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో వెంగళరావునగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందన్నారు. ఎన్నికల చివరి రోజు వరకు కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా మెరుగైన ఫలితాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

**జూబ్లిహిల్స్ ప్రచారంలో మీనాక్షి నటరాజన్**

**హైదరాబాద్, మహా :** సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పనిచేస్తున్నారని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో వెంగళరావునగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందన్నారు. ఎన్నికల చివరి రోజు వరకు కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా మెరుగైన ఫలితాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# కారుకు పంక్చర్.. ఇక పనికి రాదు

- చిల్లర రాజకీయాలు మానుకోండి.. మంత్రులం కలిసే ఉన్నాం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మహా:** మాజీ మంత్రి కేటీఆర్ గొప్ప లీడర్ కాదు.. తప్పు లీడర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు.. అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్ అని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2023 ఎన్నికల్లో కూడా ఆ ఓట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. అవి దొంగ ఓట్లయితే దానికి కారణం మీరే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నచ్చని ఓట్లను తీసేసిన చరిత్ర బీఆర్ఎస్ ది అని మంత్రి సీతక్క ఆరోపించారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు అని విమర్శించారు. ప్రస్తుతం కారుకు పంక్చర్ అయింది. పనికి రాకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నది కాంగ్రెస్. ఇళ్లు ఇస్తామని మోసం చేసింది బీఆర్ఎస్ అని అన్నారు. బీసీ జీవో ఆగినందుకు బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోండి. మంత్రులం అందరం కలిసే ఉన్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ఏపీలో మరో చరిత్ర




(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌తో పాటు గూగుల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా థామస్ కురియన్ మాట్లాడుతూ... "భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారంతో విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ హబ్‌ను ప్రారంభిస్తున్నాం. భవిష్యత్తులో దీని సామర్థ్యాన్ని మరింత పెంచుతాం" అని తెలిపారు. ఈ హబ్ ద్వారా విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి కనెక్టివిటీ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసి, అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో అనుసంధానించనున్నట్లు వివరించారు.

**భారత్ నుండే ప్రపంచానికి...**

ఈ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లను (టీపీయూ) వాడతామని, ఇవి ఏఐ ప్రాసెసింగ్‌కు రెట్టింపు వేగాన్ని అందిస్తాయని కురియన్ పేర్కొన్నారు. గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీమెయిల్ వంటి ఎన్నో సేవలను ఇకపై భారత్ నుంచే ప్రపంచానికి అందించే అవకాశం కలుగుతుందన్నారు. "ఈ హబ్ ద్వారా కేవలం టెక్నాలజీని అందించడమే కాకుండా, స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రపంచ స్థాయి ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దుతాం. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో ఇది మా భాగస్వామ్యం" అని ఆయన అన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థికి షాక్

**మాగంటి సునీత, అక్షరపై కేసు నమోదు**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ ఆరోపణలు

కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో పార్టీలన్ని ప్రచార కార్యక్రమాలతో బిజీగా ఉన్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలన కాంగ్రెస్, బీఆర్ఎస్ లు తమ అభ్యర్థులను ప్రకటించాయి. ఈ అంశంలో బీఆర్ఎస్ పార్టీ మిగతా పార్టీలతో పోలిస్తే ఓ అడుగు ముందే ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత బరిలో దిగింది. పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో.. ప్రస్తుతం ఆమె ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో బిజీగా ఉన్నారు. సునీతతో పాటు ఆమె కుమార్తె మాగంటి అక్షర సైతం ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈక్రమంలో మాగంటి సునీత, ఆమె కుమార్తెకు ఊహించని షాక్ తగిలింది. వారిద్దరి మీద కేసు నమోదయ్యింది. ఆ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత, ఆమె కుమార్తెల మీద కేసు నమోదయ్యింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను వారిపై కేసు నమోదు చేశారు. మాగంటి సునీత, ఆమె కుమార్తె ఇద్దరూ.. వెంకటగిరిలోని ఓ ప్రార్థన మందిరం వద్ద అనుమతులు తీసుకోకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారి చర్యలతో ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో మాగంటి సునీత, ఆమె కుమార్తెలతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మీద కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో పాటు మరో నలుగురి బీఆర్ఎస్ నాయకులు కూడా ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై తగ్గేదెలే..

**గట్టిగా వాదనలు వినిపించాలని అభిషేక్ మను సింఘ్వీని కోరాం**

హైకోర్టు తీర్పు బాధాకరం.. సుప్రీంలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




**ఢిల్లీ, మహా:** తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. 42 శాతం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు.


**అభిషేక్ మను సింఘ్వీతో భేటీ..**

హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి (ఈనెల 16) కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడితే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్‌గౌడ్ మంగళవారం భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరఫున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్‌కుమార్ గౌడ్ కోరారు.

# మంత్రి కొండా సురేఖ ఓఎస్డీపై వేటు

**తొలగిస్తున్నట్లు పీసీబీ సభ్య కార్యదర్శి ఆర్డర్స్**





**హైదరాబాద్, మహా:** తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ ఎన్.సుమంత్‌పై వేటుపడింది. కొండా సురేఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుమంత్.. ఆమె ఓఎస్డీగా కొనసాగుతున్నారు. కాలుష్య నియంత్రణ బోర్డులో కాంట్రాక్టు ప్రాతిపదికన ఏడాది కాల వ్యవధితో ఓఎస్డీగా 2023 డిసెంబర్ 17న సుమంత్ నియమితులయ్యారు. ఆ తర్వాత ఈ ఏడాది డిసెంబరు 16 వరకు కాంట్రాక్టు పొడిగించారు. పీసీబీ కాంట్రాక్టు ఉద్యోగిగా నియమితులై మంత్రి వద్ద ఓఎస్డీగా కొనసాగుతున్నారు. పాలనాపరమైన కారణాలతో సుమంత్‌ను తొలగిస్తున్నట్లు పీసీబీ సభ్య కార్యదర్శి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆరోపణల నేపథ్యంలోనే సుమంత్‌పై వేటు వేసినట్లు తెలుస్తోంది.

# జూబ్లీహీట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బస్తీ బాట ప్రారంభించడంతో పాటు స్థానికంగా పార్టీకి ఉన్న పట్టు, అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఉన్న మద్దతు, స్థానికంగా వివిధ వర్గాల మద్దతుతో దూకుడుమీదున్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావులు ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. పలువురు కార్పోరేషన్ల చైర్మన్లు కూడా రంగంలోకి దిగారు. ఎంఐఎం కూడా ముఖ్యమంత్రి రేవంత్ విధానాల పట్ల సానుకూలంగా ఉండగా, మద్దతు ప్రకటించే అవకాశముంది. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత బహిరంగసమావేశంలో కన్నీళ్ళు పెట్టడంపై కాంగ్రెస్ మంత్రులు ఫైరయ్యారు. బలవంతంగా ఏడిపించి ఓట్లు రాల్చుకోవాలని కుట్రలు చేస్తున్నారని, పదేళ్ళు ప్రజలను ఏడిపించి.. ఇపుడు పార్టీ కుటుంబాలను ఏడిపిస్తున్నారంటూ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇక బీజేపీ అభ్యర్థి ఎంపికపై డైలమాలో ఉండగా.. బుధవారం స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. విక్రమ్ గౌడ్, లేదా కీర్తిరెడ్డిలలో ఒకరికి టికెట్ దక్కే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం కాషాయవర్గాల్లో జరుగుతోంది. బీసీ కోణం, బిజెపి జాతీయ అధ్యక్షురాలు డికె అరుణ మద్దతుతో విక్రమ్ గౌడ్ రేసులో ఉండగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మద్దతుతో కీర్తిరెడ్డి రేసులో ఉంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గం కావడంతో అభ్యర్థి ఎంపికలో ఆయన ప్రమేయం కీలకం కానుంది. పలువురు ఇండి పెండెంట్లు కూడా ప్రచారంలో జోరు పెంచారు.

# జూబ్లీహిల్స్ దెబ్బకి గూబ గుయ్యిమనాలి

కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా ఆధారరహితం

ఉప ఎన్నికలో మీ పార్టీ చిరునామా గల్లంతవుతుంది: పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మహా:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యత. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోంది'' అని పొన్నం విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దొంగ ఓట్ల వివాదంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొన్నం ప్రభాకర్ స్పందించారు. కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా ఆధారరహితమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో ఓట్లపై నిజానిజాలు బయటపడతాయని, ప్రజలు ఎవరి కుట్రలనైనా తిప్పికొడతారని చెప్పారు.

# జూబ్లీహిల్స్ లో ఎన్ని ఓట్లతో ఓడిపోతున్నారు

- కిషన్ రెడ్డిపై రాజాసింగ్ సెటైర్లు
- మీరు ఓడిపోతే ముఖం ఎలా చూపిస్తారు

**హైదరాబాద్, మహా:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని టార్గెట్ చేసిన బీజేపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి తన మాటల తూటలు వదిలారు. 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు..? అంటూ సెటైర్లు వేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ని గెలిపిస్తారా, కాంగ్రెస్‌ని గెలిపిస్తారా సోషల్ మీడియాలో మీకు జనాలు క్వశ్చన్ అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉంది.' అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. మీరు భారీ ఓట్లతో ఓడిపోతే జాతీయ నాయకులకు, కేంద్ర అధికారులకు మళ్లా మీ ముఖం ఎట్లా చూపెడతారు.. కొద్దిగా ఆలోచన చేయండి సర్ అంటూ రాజాసింగ్ సూచించారు. ప్రతి ఒక్క పార్లమెంట్లో, ప్రతి ఒక్క నియోజకవర్గంలో, ప్రతి ఒక్క డివిజన్లో మేలు చేసే అలవాటు ఉన్నది. ఇవాళ మీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే చాలామంది మీ మేలు కోసం ఎదురుచూస్తున్నారు. నా జిల్లాని సర్వనాశనం చేసి నన్ను బయటికి పంపించారు మీరు కూడా ఏదో ఒక రోజు వెళ్తారు పక్కా.' అంటూ.. రాజాసింగ్ మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం అభ్యర్థిని ఎందుకు పెట్టలేదు. ఓవైసీ మీకు మంచి స్నేహితుడు ఆయన్ను అడగండి అంటూ రాజాసింగ్ సూచించారు.

# కవిత సంచలన నిర్ణయం

- రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేయనున్న ఎమ్మెల్సీ
- ఈ నెల చివరి వారంలో ప్రారంభం కానున్న యాత్ర
- అన్ని జిల్లాల మీదుగా యాత్ర కొనసాగేలా ప్రణాళిక
- తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా యాత్ర చేయాలని ప్లాన్



**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా యాత్ర చేపట్టాలని కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. అక్టోబర్ చివరి వారంలో ప్రారంభించనున్న ఈ యాత్రలో భాగంగా తెలంగాణ మొత్తం 33 జిల్లాల మీదుగా కొనసాగేలా ప్రణాళికలు రూపొందించారు. అయితే తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఫొటో లేకుండానే ఈ యాత్రను నిర్వహించాలని కల్వకుంట్ల కవిత నిర్ణయించారు. ఇక ఈ యాత్రలో తన ఫొటోతోపాటు.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోను.. యాత్ర పోస్టర్లలో డిజైన్ చేయాలని తెలంగాణ జాగృతి శ్రేణులకు కల్వకుంట్ల కవిత ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చి.. సొంతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు, పోరాటం చేస్తున్న నేపథ్యంలోనే కేసీఆర్ ఫొటో ఉంటే.. తమ శ్రేణులకు తప్పుడు సంకేతాలు వెళ్తాయనే ఉద్దేశంతోనే కేసీఆర్ ఫొటో లేకుండా ఈ యాత్రను నిర్వహించాలని భావిస్తున్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ మేధావులు, విద్యావంతులతో గత కొంతకాలంగా కల్వకుంట్ల కవిత వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలోనే యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం విడుదల చేయనున్నట్లు జాగృతి వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం పోరాటాలు చేసి.. ఇప్పుడు ఎవరూ పట్టించుకోకుండా ఉండే వారిని కల్వకుంట్ల కవిత కలవనున్నారు. అంతేకాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యావంతులు, సామాజిక వేత్తలతోనూ కవిత ముచ్చటించనున్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, బీసీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగానే తెలంగాణ జాగృతి పనిచేస్తుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీల హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తామని తేల్చి చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం

- అన్ని వర్గాలకు సముచితంగా విద్యావకాశాలు
- వర్గీకరణ ఫలితాలు కండ్ల ముందు కనిపిస్తున్నాయి
- విద్యాశాఖ అధికారులతో సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్, మహా:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో విద్యావకాశాల్లో సామాజిక న్యాయం సాధ్యపడిందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఇంతకాలం ప్రొఫెషనల్ కోర్సుల్లో నామమాత్రంగా ఉన్న వర్గాలకు, రిజర్వేషన్ల వర్గీకరణతో ఈ ఏడాది సముచిత ప్రాధాన్యం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలకు కూడా ఈ ఏడాది మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సముచిత సంఖ్యలో సీట్లు రావడం సంతోషంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల ప్రకారమే ఈ ఏడాది ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల సీట్లను భర్తీ చేశారు. ఈ మేరకు ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల్లో ఆయా వర్గాల విద్యార్థులకు వచ్చిన సీట్లు, ఇతర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష చేశారు. మంగళవారం ఉదయం సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, డాక్టర్ యోగితారాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్, జేఎన్‌టీయూ వీసీ కిషెన్ కుమార్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బావురి, మెహతర్, మాంగ్, బేడ బుడగ జంగం, మన్నె, కొలుపులవాండ్లు తదితర అత్యంత వెనుకబడిన కులాల పిల్లలకు ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు. ఎంబీబీఎస్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 41 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 561 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 324 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 378 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 8246 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 5466 సీట్లు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఫార్మసీలో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 60 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 1603 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 898 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు. గ్రూప్ 2, గ్రూప్ 3 కులాల పిల్లలు తమకు రిజర్వ్ చేసిన సీట్లతో పాటు, ఓపెన్ కేటగిరీలోనూ పెద్ద సంఖ్యలో సీట్లు సాధించారని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం అవుతుందని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు. ఇందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు కండ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణతో ఇన్నాళ్లూ గుర్తింపునకు నోచుకోని వర్గాల పిల్లలకు కూడా ఉన్నత విద్యావకాశాలు రావడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేర్చుకోవడం, మొదటి ఏడాదిలోనే వర్గీకరణ ఫలాలు ఆయా కులాలకు అందడం మరింత ఆనందాన్ని ఇస్తోందన్నారు. వర్గీకరణ అనేది అత్యంత వెనుకబడిన కులాల వారికి చేయూతనిచ్చి సామాజిక న్యాయాన్ని సాధించడం కోసమే తప్ప, ఏ కులానికి వ్యతిరేకం కాదు అని తాము మొదట్నుంచీ చెబుతున్నామని, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర సీట్ల కేటాయింపుతో ఇది మొదటి ఏడాదిలోనే నిరూపితం అయిందన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే.. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లలో సీట్లు పొందిన ఎస్సీ కులాల విద్యార్థులు, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్ అవకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు మంత్రి సూచించారు. అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులు, ఇంగ్లీష్ భాష రాకపోవడం వంటి సమస్యలతో ఆత్మన్యూనత భావానికి లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది డ్రాప్ అవుట్స్‌కు దారి తీస్తుందని మంత్రి హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా విద్యార్థులు ఆత్మన్యూనతకు లోను అవకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక తరగతుల నిర్వాహించాలని, సైకాలజిస్టులతో మోటివేషన్ క్లాసులు చెప్పించాలని సూచించారు.

# సుప్రీంకోర్టులో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

- ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయండి
- సిట్ అడిగిన సమాచారం ఇవ్వాల్సిందేనన్న కోర్టు
- ఇంటలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ పొడిగింపు
- తదుపరి విచారణ నవంబర్ 18కు వాయిదా



**న్యూఢిల్లీ, మహా :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయాలని సుప్రీం ఆదేశించింది. అలాగే ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ పొడిగించిన న్యాయస్థానం.. తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. కేసుపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీవీ నాగరత్నం, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినించారు. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు కేసు దర్యాప్తునకు సహకరించడం లేదని, ఆయనను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలని కోర్టును కోరారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ ద్వారానే నిజాలు బయటికి వస్తాయన్నారు. డిజిటల్ డివైసెస్‌లో డాటా ఫార్మా చేశారని ఐ ఫోన్, ఐ క్లౌడ్ పాస్వర్డ్ ఇవ్వడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం మారగానే హార్డ్ డిస్క్ ల్లో డేటా ధ్వంసం చేసినట్లు న్యాయవాదులు తెలియజేశారు. కొత్తగా 50 హార్డ్ డిస్కులు అక్కడ పెట్టారన్నారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, బిల్డర్లు, వ్యాపారుల ఫోన్ లు టాప్ చేశారని సుప్రీంలో వాదనలు వినిపించారు. నక్సలైట్ల పేరుతో ఈ కార్యక్రమాలన్నీ చేసినట్లు తెలిపారు. డేటా మొత్తం డిలీట్ చేసి డివైసెస్ తమకు ఇచ్చారని తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాదులు వాదించారు. ప్రభాకర్ రావు తరపున న్యాయవాది శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు డివైస్ రీసెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆయనను 11సార్లు పిలిపించి 80 గంటల పాటు విచారణ జరిపినట్లు తెలిపారు. డేటాను ప్రభాకర్ రావు డిలీట్ చేయలేదని డిపార్ట్మెంట్ డిలీట్ చేసిందని చెప్పారు. ప్రభాకర్ రావు డిపార్ట్‌మెంట్‌లో ఒకరు కాదని, ఆయన్ను పెడతానని ముఖ్యమంత్రి బాహటంగా బెదిరించారంటూ అంటూ లాయర్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న సుప్రీం కోర్టు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయాలి ఆదేశిస్తూ ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణను పొడిగించింది. ఈకేసు తదుపరి విచారణను నవంబర్ 18న మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది.

## గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి రూ.10 వేల కోట్ల ఆదాయం

### కేంద్రమంత్రి పెమ్మసాని

**ఢిల్లీ, మహా :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.10 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఇతర సంస్థలూ విశాఖకు వచ్చే అవకాశం ఉందన్నారు. గూగుల్.. విశాఖకు రావడానికి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ విశేషంగా కృషి చేశారని చెప్పారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్‌తో ఇవాళ చారిత్రక ఒప్పందం కుదర్చుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది.

# కాళేశ్వరం కహానీ

## ముగ్గురు ఇంజినీర్లపై విజిలెన్స్ కొరడా

### రూ. 400 కోట్ల విలువ చేసే ఆస్తులు నిషేధిత జాబితాలోకి...

**హైదరాబాద్, మహా :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇంజనీర్లుగా పని చేసిన ముగ్గురిపై విజిలెన్స్ కొరడా ఝుళిపించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కూడబెట్టారన్న ఆరోపణలను ఈ ముగ్గురూ ఎదుర్కుంటున్నారు. ఇటీవల గజ్వేల్ ఈఎన్‌సీ, కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ ఎండీగా పని చేసిన భూక్యా హరిరాం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఈఎన్సీ మురళీధర్ ఇళ్లల్లో ఏసీబీ దాడులు జరుపగా కళ్లు చెదిరే అక్రమాస్తులు బయట పడిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఇంజినీర్లకు విజిలెన్స్ శాఖ షాక్ ఇచ్చింది. వీరికి సంబంధించిన ఆస్తులను నిషేధిత జాబితాలోకి చేరింది. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ దాదాపు రూ. 400 కోట్లకు పైగా ఉంటుంది. అక్రమాస్తుల కేసులో వీరు బెయిల్‌పై ఉన్నారు. అయితే కోర్టులో ఈ కేసు తేలే వరకు నిషేధిత జాబితాలో ఉన్న ఆస్తుల విషయంలో ఎలాంటి క్రయవిక్రయాలు జరిపేందుకు వీలుండదు. ఇంజినీర్ల అవినీతి ఆస్తుల చిట్టాతో ఏసీబీ డైరెక్టర్ నీటి పారుదల శాఖకు లేఖ రాశారు. దీంతో వారి అక్రమ ఆస్తులను అటాచ్ చేయాలని నీటి పారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా నోటిఫికేషన్ జారీ చేశారు. దీనికి విజిలెన్స్ కమిషన్ సమ్మతించింది.

**బినామీ పేర్ల మీద అక్రమాస్తులు**

నీటి పారుదల శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన నూనె శ్రీధర్ ఇళ్లు, బంధువుల ఇళ్లపై జూన్ లో ఏసీబీ దాడులు చేసింది. ఈ దాడుల్లో కళ్లు చెదిరే అక్రమాస్తులు బయటబడ్డాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న శ్రీధర్ ఆస్తులతో పాటు ఆయన భార్య, కుమారుడు, కుమార్తె, బినామీల పేరు మీద మొత్తం రూ.110 కోట్లకుపైగా ఆస్తులను కూడబెట్టినట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. భూక్యా హరిరాం ప్రాజెక్టుల రీడిజైనింగ్ తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో చీఫ్ ఇంజినీరుగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఈయనను కూడా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మేలో అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసింది. అప్పటికి హరిరాం గజ్వేల్ ఈఎన్సీగా, కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి నిధులు సమకూర్చిన కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఎండీగా ఉన్నారు. అరెస్టు తర్వాత ఆయన్ను నీటిపారుదల శాఖ సస్పెండ్ చేసింది. మరోవైపు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్ అయిన చీటి మురళీధర్‌కు సంబంధించిన ఆస్తులపై జులైలో ఏసీబీ దాడులు నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తులను అక్రంగా కూడబెట్టినట్లు గుర్తించింది. అనంతరం కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్టు చేసింది. ఈయన అక్రమాస్తుల విలువ బహిరంగా మార్కెట్‌లో దాదాపు రూ. 100 కోట్లు ఉంటుందని అధికారులు అంచానా వేశారు.



## జూబ్లీహిల్స్ మల్లారెడ్డి వెరైటీ ప్రచారం

### సెలూన్ షాపులో కటింగ్.. టీకొట్టులో ఛాయ్ అందించి..

**జూబ్లీహిల్స్, మహా :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి జోరుగా ప్రచారం చేస్తోంది. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా మాజీ మంత్రి మల్లారెడ్డి , ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలో వినూత్నంగా ప్రచారం చేశారు. ఓ టీ కొట్టులో వినియోగదారులకు చాయ్ అందించారు. సెలూన్‌లో ఓ వ్యక్తికి.. మల్లారెడ్డి హెయిర్ కట్ చేసి ఓట్లు అభ్యర్థించారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు గుడ్ న్యూస్

## 18న సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు

### ఏర్పాట్లపై సీఎస్ రామకృష్ణారావు అధికారులతో సమీక్ష



**హైదరాబాద్, మహా:** గ్రూప్2 అభ్యర్థులకు గుడ్ న్యూస్. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్2 కి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరుగనుంది. మొత్తం 782మంది గ్రూప్2 అభ్యర్థులు ఈ సందర్భంగా నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే, సర్టిఫికెట్ల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే రెవెన్యూ, హోమ్, జీఏడీ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.



### ఉద్యోగులందరూ తెలంగాణ రైజింగ్

## విజన్ -2047 సర్వేలో పాల్గొనాలి

- సిటిజన్ సర్వేలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వండి
- సర్క్యులర్ జారీ చేసిన చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్ ను రూపొందిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్2047 సర్వేలో అందరూ ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కోరింది. అలాగే ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను http //www.telangana.gov.in/telanganarising/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియజేసింది.

# బీసీ రిజర్వేషన్లు.. మా హక్కు

## ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదు: కోదండరాం

### గల్లీ నుండి ఢిల్లీ స్థాయి వరకు జరిగే పోరాటంలో కలిసి రండి: ఆర్. కృష్ణయ్య

### బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్ ఆవిష్కరించిన బీసీ సంఘాల నేతలు

**హైదరాబాద్, మహా:** రిజర్వేషన్లు బీసీల హక్కు అని, దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. సమానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. “ రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం” అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది. బీసీ సంఘాలు 18న నిర్వహించే బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది.

**గల్లి నుండి ఢిల్లీ స్థాయి వరకు పోరాటం..**

బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని ఎంపీ, బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని వ్యక్తం చేశారు. సామాజిక ఉద్యమాలకు మద్దతుగా నిలుస్తున్న కోదండరాం బీసీల ఉద్యమానికి అండగా ఉండాలని కోరారు. గల్లి నుండి ఢిల్లీ స్థాయి వరకు జరిగే పోరాటంలో తమతో కలిసి రావాలని ఆయన కోరారు.

### ఎవరు ఏమనుకున్నా..

## నా బాధ్యత నాకు తెలుసు

- ఓపెన్ గా మాట్లాడడం వల్ల.. వేరేరకంగా చిత్రిస్తున్నారు
- మంత్రి కొండా సురేఖ సంచలన కామెంట్స్

**వరంగల్, మహా:** మరోసారి మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ఆధిపత్యాన్ని దెబ్బతీయాలని..కొంతమంది రెడ్డిలు లాబీయింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆమె హన్మకొండ జిల్లాలో మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. మంత్రిగా తాను ఏ పని చేసినా వివాదం చేయాలనుకుంటున్నారని అన్నారు. అందుకే మౌనంగా తన పనులు తాను చేయాలనుకుంటున్నానని తెలిపారు.ఎవరినో ఏదో చేయడానికి ఢిల్లీ, హైదరాబాద్‌లో లాబీయింగ్ చేయాల్సిన అవసరం తనకు లేదని చెప్పారు. ఏది ఉన్నా పార్టీ అధిష్ఠానానికే నేరుగా చెప్పి రాజకీయాలు చేస్తానని అన్నారు. ఎవరు ఏమనుకున్నా మంత్రిగా తన బాధ్యతలు తనకు తెలుసునన్నారు. పనులు వేగంగా జరగాలన్నదే తనది, సీఎం రేవంత్ ఆలోచన అని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ప్రతి విషయం ఓపెన్‌గా మాట్లాడటం తనకు అలవాటు అని చెప్పుకొచ్చారు. మేడారం టెండర్ల విషయంలో తనకు ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేవన్నారు సురేఖ. మూడు కంపెనీలు టెండర్లు వేశాయని, అందులో ఎవరి ఎలిజిబులిటీ వారిదని తెలిపారు. ఇక నటుడు నాగార్జున విషయంలో తాను మాట్లాడింది వేరని... కానీ దాన్ని మరోలాగా చిత్రీకరించారని చెప్పుకొచ్చారు. అందుకే మీడియాతో తాను ఓపెన్‌గా ఉండటం లేదని, మౌనంగా తన శాఖ పనులు చేసుకుంటున్నానని వెల్లడించారు.

### తండ్రి బీఫామ్ ఇచ్చాడు..

## కొడుకు వెనక్కి తీసుకున్నాడు

### లాలూ ఇంట నాటకీయ పరిణామం

**మహా :** అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్ లో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్ మహాఘట్ బంధన్ పార్టీల మధ్య సీట్ల పంపకంపై మల్లగుల్లాలు పడుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం తండ్రీకొడుకులు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిపారు. ముందుగా లాలూ ప్రసాద్ యాదవ్ పాట్నాకు తిరిగి వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ను ఆశిస్తున్న పలువురు ఆర్జేడీ నేతలు ఆయన నివాసం వద్ద వేచి ఉన్నారు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ ఆర్జేడీ నేతలు పలువురిని నివాసంలోకి పిలిచి బీ ఫామ్ ను అందజేశారు. పార్టీ నేతలు పలువురికి పసుపు రంగులో ఉన్న కవర్లను లాలూ అందిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పార్టీ టికెట్ కన్ఫర్మ్ అయిన సంతోషంతో సదరు అభ్యర్థులు ఇంటికి వెళ్లగా.. అర్ధరాత్రి సీన్ మారిపోయింది. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తేజస్వీ యాదవ్ తండ్రితో చర్చలు జరిపారు. అనంతరం బీ ఫామ్ ఇచ్చిన నేతలకు లాలూ ఫోన్ చేసి ఇంటికి పిలిపించుకున్నారు. వారికి అందజేసిన బీఫామ్ లను తనయుడు వెనక్కి తీసుకున్నారు. దీనికి పార్టీ అధిష్ఠానం ఎలాంటి కారణాలు చెప్పలేదని సదరు నేతలు మీడియాకు వివరించారు.

### ధాన్యం సేకరణలో క్షేత్ర స్థాయిలో

# రైతులను చైతన్య పరచాలి

### మిల్లర్స్, సివిల్ సప్లయ్ అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ధాన్యం సేకరణలో అక్రమాలకు తవ్వివకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయంలో వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి నుండి కొనుగోలు కేంద్రాల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్స్, సివిల్ సప్లయ్ అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 34 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాదాపు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, జిల్లాలో 6 లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, ధాన్యం సేకరణ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ, ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్య పరచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పచ్చి ధాన్యం కోయకుండా రైతులను, హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంట వెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. క్రాప్ బుకింగ్, ధాన్యం సేకరణ వివరాలను వెంట వెంటనే నమోదు చేస్తూ, రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తున్నామని, అయితే గన్నీ బస్తాల పంపిణీ ఇష్టారీతిన కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సదస్సులో డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లైస్ డీ.ఎం హరీష్, డీసీఓ సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉష, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్స్, కొనుగోలు కేంద్రాల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ ప్రేమ పేరుతో మంచిచి గర్భవతిని చేసిన వైనం

### పోలీసుల అదుపులో హోంగార్డు




**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ లో దారుణం చోటు చేసుకుంది. ప్రేమ పేరుతో యువతిని గర్భవతిని చేసి ఆసుపత్రికి తీసుకెళ్లి పెగ్నెట్ తీసివేసి క్రమంలో మహిళా మృతి చెందిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాలమాకుల గ్రామంలో నివాసముండే యువతీని ప్రేమ పేరుతో హోంగార్డు మధుసూదన్ వంచించి లొంగదీసుకున్నాడు. యువతి ప్రేగ్నేట్ కావడంతో యువతికి అబార్షన్ చేయించేందుకు ఆర్ఎంపి డాక్టర్ పద్మజ వద్దకు మధుసూదన్ తీసుకెళ్లాడు. ఆర్ఎంపి డాక్టర్ పద్మజ యువతికి అబార్షన్ చేస్తుండగా వైద్యం వికటించి యువతి మృతి చెందింది. స్థానికుల సమాచారంతో పోలీసులకు విషయం తెలియడంతో ఆర్ఎంపి డాక్టర్ పద్మజ పరారయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించిన పోలీసులు. నిందితుడు హోంగార్డ్ మధుసూదన్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.




# 2030 నాటికి మార్స్‌పైకి మానవులు

## స్టార్‌షిప్ ఫ్లైట్ 11 ప్రయోగం సక్సెస్



త్వరలోనే మానవులు మార్స్ పైకి వెళ్ళే కల నెరవేరబోతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత శక్తివంతమైన రాకెట్ "స్టార్‌షిప్ ఫ్లైట్ 11" ఒక ప్రధాన పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. దీనిని అక్టోబర్ 13న టెక్సాస్‌లోని స్టార్‌బేస్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు. ఇది స్పేస్‌ఎక్స్ 11వ టెస్ట్ ఫ్లైట్. దీని అన్ని ప్రధాన లక్ష్యాలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ స్టార్‌షిప్ 11వ ఫ్లైట్ టెస్ట్ స్పేస్‌ఎక్స్ అతిపెద్ద పునర్వినియోగ రాకెట్‌కు సంబంధించినది. టెక్సాస్‌లోని స్టార్‌బేస్ నుంచి స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్ రాకెట్‌ను ప్రయోగించారు. బూస్టర్ విడిపోయి అంతరిక్షంలో నియంత్రిత పద్ధతిలో ప్రయాణించింది. అనంతరం అంతరిక్ష నౌక గల్ఫ్ ఆఫ్ మెక్సికోలోని హిందూ మహాసముద్రంలో దిగింది. ఈ పరీక్ష ఎటువంటి వైఫల్యాలు లేకుండా విజయవంతంగా పూర్తయింది. మునుపటిలాగే స్టార్‌షిప్ 8 స్టార్‌లింక్ ఉపగ్రహాలను మోసుకెళ్లింది. మెక్సికన్ సరిహద్దుకు సమీపంలోని స్టార్‌బేస్ నుంచి ఈ మిషన్ టెస్టింగ్ ప్రయోగం 60 నిమిషాలకు పైగా కొనసాగింది. దీనిని పూర్తిస్థాయి స్టార్‌షిప్ టెస్ట్ ఫ్లైట్‌గా పరిగణిస్తారు. స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు, సీఈవో ఎలోన్ మస్క్ దీనిని నిర్వహిస్తున్నారు. 2027 నాటికి చంద్రుని ఉపరితలంపైకి మానవులను తిరిగి పంపించాలనే లక్ష్యంతో ఉన్న నాసాకు స్టార్‌షిప్ ఫ్లైట్ చాలా ముఖ్యమైనది. మూన్ ల్యాండర్‌ను అభివృద్ధి చేయడానికి నాసా.. స్పేస్‌ఎక్స్‌కు $3 బిలియన్ విలువైన కాంట్రాక్టును ఇచ్చింది. ఈ ఒప్పందం ఆర్టెమిస్ ప్రోగ్రామ్‌లో భాగం. ఇది మానవులను చంద్రునిపైకి తిరిగి పంపే లక్ష్యంతో ఉన్న నాసా ప్రాజెక్ట్.

### మైలురాయి

ఎలాన్ మస్క్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన "హ్యూమన్స్ ఆన్ మార్స్"కు ఈ ప్రయత్నం మైలు రాయిగా ఉండబోతుంది. ఎలాన్ మస్క్ విజన్ ఒకే లక్ష్యానికి మించి విస్తరించి ఉంది. అంగారక గ్రహంపై శాశ్వత, స్వయం సమృద్ధి గల మానవ నివాసాన్ని త్వరగా స్థాపించడానికి ప్రతి రెండు సంవత్సరాలకు 2,000 అంతరిక్ష నౌకలను ప్రయోగించడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. 2030లలో మానవసహిత మార్స్ మిషన్ కోసం 2026 మార్స్ లక్ష్యాన్ని సాధించేందుకు ఫ్లైట్ టెస్ట్‌ల సమయంలో అనేక క్లిష్టమైన సాంకేతిక సవాళ్లను అధిగమించే సామర్థ్యం స్టార్‌షిప్‌కు ఉండాలి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మస్క్ దీనిపై పనిచేస్తున్నారు. వీటిలో ప్రధానమైనది సంక్లిష్టమైన కక్ష్యలోనే ఇంధనం నింపే ప్రక్రియ. అది అంగారక గ్రహానికి చేరుకునే సుదూర ప్రయాణానికి చాలా అవసరం. 2026 చివరిలో అరుదైన గ్రహ అమరికతో భూ గ్రహం మార్స్‌కు అతి తక్కువ దూరంలో ఉంటుంది. ఆ సమయంలో భూమి నుంచి అతి తక్కువ ప్రయాణంతో అంగారక గ్రహాన్ని చేరుకోవచ్చు. ఇందుకోసం దాదాపు 7 నుంచి 9 నెలల సమయం పడుతుంది. ఈ అవకాశం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తుంది. ఈ నేపథ్యంలో 2026 చివరినాటికి స్టార్‌షిప్ సిద్ధంగా లేకపోతే స్పేస్‌ఎక్స్ 2028లో జరిగే తదుపరి అలైన్‌మెంట్ విండో వరకు వేచి ఉంటుందని ఎలాన్ మస్క్ ఇటీవలే వెల్లడించారు. మొదటి మిషన్‌లో టెస్లా నిర్మించిన ఆప్టిమస్ హ్యూమనాయిడ్ రోబోట్‌ల సిమ్యులేట్ సిబ్బంది ఉంటారు. తదుపరి ల్యాండింగ్‌లో మానవ సిబ్బంది చేరే అవకాశం ఉంది.

### టెక్సాస్ నుండి స్టార్‌షిప్ ప్రయోగాలు

స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్ ప్రోగ్రామ్ అనేది మానవులను అంగారక గ్రహానికి తీసుకెళ్లడానికి రూపొందించిన పూర్తిగా పునర్వినియోగించదగిన రాకెట్ వ్యవస్థ. ఇందులో సూపర్ హెవీ బూస్టర్, స్టార్‌షిప్ అప్పర్ స్టేజ్ ఉన్నాయి. ఇప్పటివరకు మొత్తం 11 ప్రయోగాలు నిర్వహించారు. మొదటి ప్రోటోటైప్ పరీక్షలు 2019లో ప్రారంభమయ్యాయి. అయితే ఇంటిగ్రేటెడ్ ఫ్లైట్ టెస్ట్‌లు ) ఏప్రిల్ 2023 నుంచి ఆర్బిటాల్ అటెంప్ట్స్‌గా నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు మొత్తం 11 ఐఎఫ్ టి లు పూర్తయ్యాయి. వీటిలో చివరిది ఐఎఫ్ టి 11 ఇప్పుడు విజయవంతమైంది. మొదటి నాలుగు ఇంటిగ్రేటెడ్ స్టార్‌షిప్ పరీక్షలు పేలుళ్లు లేదా విఫల ఫలితాలతో ముగిశాయి. కానీ IFT5తో స్పేస్‌ఎక్స్ సూపర్ హెవీ బూస్టర్ (పునర్వినియోగాన్ని ప్రదర్శిస్తూ) విజయవంతమైన "క్యాచ్"ను సాధించింది. 2025 మధ్య నాటికి కంపెనీ మొత్తం ఏడు ఇంటిగ్రేటెడ్ ఫ్లైట్ టెస్ట్‌లను విజయవంతంగా నిర్వహించింది. ఈ స్టార్‌షిప్ ప్రయోగాలను టెక్సాస్‌లోని స్టార్‌బేస్ నుంచి నిర్వహిస్తున్నారు. వాటి ప్రధాన లక్ష్యాలు రాప్టర్ ఇంజిన్లు, హీట్ షీల్డ్, రీఎంట్రీ, బూస్టర్ క్యాప్చర్ (మెక్ టవర్‌తో), ఉపగ్రహ విస్తరణ. ఇవి నాసా ఆర్టెమిస్, స్టార్‌లింక్, మార్స్ మిషన్‌లకు కీలకం.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

**మీ రచనలు పంపాల్సిన చిరునామా:**
mahaapatrika@gmail.com
whatsapp: 74369 39999

# నిద్ర లేమితో కుదేలవుతున్న జెన్-Z ఆరోగ్యం



ఆరోగ్యానికి మూల స్తంభాలలో నిద్ర ఒకటి. కానీ, 1997 నుంచి 2012 మధ్య జన్మించిన 'జెన్Z' (జనరేషన్Z) యువత మాత్రం, తగినంత విశ్రాంతి పొందడంలో అపూర్వమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దీన్ని పెద్దలు 'దురలవాటు'గా కొట్టిపారేయవచ్చు. కానీ, దీని వెనుక ఉన్న వాస్తవం చాలా క్లిష్టమైంది. నిరంతర డిజిటల్ వినియోగం, తీవ్రమైన ఆందోళన స్థాయిలు, పెరుగుతున్న డిప్రెషన్ కేసులు ఈ దీర్ఘకాలిక నిద్ర లేమికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. 'సైన్స్‌డైరెక్ట్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, ఈ యువత రోజుకు కేవలం 6 గంటల నిద్ర మాత్రమే పొందుతున్నారు. ఇది యువకులు, యుక్తవయస్కులకు సిఫార్సు చేసిన 8 నుంచి 10 గంటల కంటే చాలా తక్కువ. జెన్Zలో దీర్ఘకాలిక నిద్ర లేమి కేవలం మానసిక ఆరోగ్యాన్నే కాదు, వారి ఆలోచనా సామర్థ్యాలు, మొత్తం ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### స్క్రీన్ టైమ్: నిద్రపై తీవ్ర ప్రభావం

జెన్Z నిద్ర సమస్యలకు ప్రధాన కారకం డిజిటల్ టెక్నాలజీ. స్మార్ట్‌ఫోన్‌లు, ట్యాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్‌ల నుంచి వెలువడే 'బ్లూ లైట్' మెలటోనిన్ (Melatonin నిద్ర హార్మోన్) ఉత్పత్తిని అడ్డుకుంటుంది. ఇది సహజ నిద్ర చక్రాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. సామాజిక మాధ్యమాలు, స్ట్రీమింగ్, ఆన్‌లైన్ గేమింగ్ వంటివి 'నిద్ర వాయిదా వేయడానికి' దారితీస్తున్నాయి. అంటే, విశ్రాంతిని వదులుకుని యువత అర్ధరాత్రి వరకు వాటికి అంకితమవుతున్నారు. పడుకోవడానికి ఒక గంట ముందు డివైజ్‌ల వాడకాన్ని ఆపేసిన టీనేజర్లు, వారంలో దాదాపు రెండు గంటల అదనపు నిద్రను పొందుతున్నారని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. అయితే నోటిఫికేషన్‌లు, 'ఏదైనా మిస్ అవుతానేమో' అనే భయం.. యువతను డిస్‌కనెక్ట్ అవ్వకుండా అడ్డుకుంటున్నాయి. ఇది ఆందోళన, చిరాకు, మూడ్ డిస్ట్రబెన్సెస్‌ను పెంచుతోంది.

### ఒత్తిడి, హార్మోన్ల మార్పుల ప్రభావం

జెన్Z యువత మునుపెన్నడూ లేనంత ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా, గత మూడేళ్లలో మానసిక ఆరోగ్యం క్షీణించిందని ఈ వర్గంలో 25% మంది నివేదించారు. అదే 'బేబీ బూమర్స్'లో కేవలం 14% మాత్రమే. ముఖ్యంగా మహిళా యువత తీవ్రంగా ప్రభావితమవుతున్నారు.

### ఆర్థిక ఒత్తిళ్లు... అకడమిక్ ఒత్తిళ్లు

సోషల్ మీడియాలో ఇతరులతో పోల్చుకోవడం. ...వంటి అంశాలు 'కార్టిసాల్' (Cortisol ఒత్తిడి హార్మోన్) స్థాయిలను పెంచి, నిద్రకు భంగం కలిగిస్తున్నాయి. అంతేకాకుండా, యుక్తవయస్సు, సహజ హార్మోన్ల మార్పుల కారణంగా వారి అంతర్గత జీవ గడియారం కూడా ఆలస్యంగా పనిచేస్తుంది. దీనితో, టీనేజర్లు సహజంగానే ఆలస్యంగా నిద్రపోవడానికి సిద్ధంగా ఉంటారు. ఈ కారకాలన్నీ, సరైన నిద్ర పరిశుభ్రత లేకపోవడం, ఉదయం త్వరగా లేవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి వాటితో కలసి, అలసట, జ్ఞాపకశక్తి సమస్యలు, భావోద్వేగ అస్థిరతకు దారితీస్తున్నాయి.

### డిజిటల్ కర్ఫ్యూ...

నిద్రపోయే సమయానికి ఒక గంట ముందు అన్ని డిజిటల్ పరికరాలను దూరంగా ఉంచాలి. బ్లూ లైట్ ఫిల్టర్లు: రాత్రిపూట డివైజ్‌లు వాడాల్సి వస్తే, బ్లూ లైట్ ఫిల్టర్లను ఉపయోగించాలి. మైండ్‌ఫుల్‌నెస్, మెడిటేషన్: ధ్యానం, శ్వాస వ్యాయామాలు వంటివి ఒత్తిడిని తగ్గించి నిద్రను మెరుగుపరుస్తాయి. ఒకే సమయానికి నిద్ర, మేల్కొలుపు: వారాంతాల్లో కూడా ఒకే సమయానికి నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి: పగటిపూట సూర్యరశ్మికి గురికావడం వలన అంతర్గత నిద్ర చక్రాన్ని నియంత్రించుకోవచ్చు. CBT-I & సప్లిమెంట్స్: అవసరమైతే, కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ ఫర్ ఇన్సోమ్నియా (CBT-I), మెలటోనిన్ సప్లిమెంట్లను వైద్యుల సలహా మేరకు ఉపయోగించాలి. డాక్టర్ మేఘా అగర్వాల్ ఒక సాంస్కృతిక మార్పు అవసరాన్ని నొక్కి చెప్పారు. "విశ్రాంతి అనేది విలాసం కాదు. ప్రాధాన్యత కలిగిన అవసరం అనే భావనను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. సరైన అవగాహన, ఆచరణాత్మక వ్యూహాలు, సామాజిక మద్దతుతో, జెన్-Z ఈ దీర్ఘకాలిక నిద్ర లేమి చక్రాన్ని బద్దలు కొట్టవచ్చు. తద్వారా మానసిక, మేధో, భావోద్వేగ శ్రేయస్సును మెరుగుపరుచుకోవచ్చు" అని ఆమె తెలిపారు.


### సైకియాట్రిస్ట్ డా. మేఘా అగర్వాల్ ఏమంటున్నారు?

కైలాష్ దీపక్ హాస్పిటల్‌లోని కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డా. మేఘా అగర్వాల్, 'హిందుస్థాన్ టైమ్స్ లైఫ్‌స్టైల్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ నిద్ర లేమి సమస్య తీవ్రతను వివరించారు. ఈ దెబ్బతిన్న నిద్ర విధానాలు వారి మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని, తద్వారా ఒత్తిడి, ఆందోళన, మూడ్ స్వింగ్స్ పెరగడానికి దారితీస్తున్నాయని ఆమె తెలిపారు. "జెన్Zలో నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర రుగ్మతలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటికి చికిత్స చేయకపోతే, అవి మానసిక ఆరోగ్యం, ఏకాగ్రత, రోగనిరోధక శక్తిని మరింత దిగజార్చగలవు" అని డాక్టర్ మేఘా అగర్వాల్ హెచ్చరించారు.

### పరిష్కార మార్గాలు: ఆరోగ్యకరమైన నిద్ర కోసం ఏం చేయాలి?

ఆరోగ్యకరమైన నిద్ర విధానాలను పునరుద్ధరించడానికి, డాక్టర్ మేఘా అనేక మార్గాలను సూచించారు.

# మరో దేశంలో జెన్-జీ భగ్గు




జెన్ జీ దెబ్బకు దేశాధినేతలు మారిపోతున్నాయి. చాలా దేశాల్లో అన్యాయాలపై జెన్ జీ తిరగబడితే.. అధినేతల తలదాచుకునేందుకు పరాయి దేశాలకు పరాపై దాచుకుంటున్న స్థితి. ఇపుడు మరో దేశంలో జెన్‌జీ నిరసనలు భగ్గుమన్నాయి. తూర్పు ఆఫ్రికా దేశం మడగాస్కర్‌లో జెన్‌జీలు నిరసనలతో హోరెత్తిస్తున్నారు. అక్టోబర్ 13న ఆ దేశ అధ్యక్షుడు ఆండ్రీ రజోయెలినా దేశం విడిచి పరారయ్యారని వార్తలొచ్చాయి. దీంతో ఈ నిరసనలు పూర్తిస్థాయి తిరుగుబాటుగా మారాయి. దీనిపై మడగాస్కర్ సైనికులు స్పందిస్తూ.. తాము నిరసనకారులను అణచివేయబోమని, తాము ప్రజలను రక్షించేందుకే ఉన్నామని ప్రకటించారు. ఆ దేశంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులపై స్పష్టమైన రిపోర్టులు రావడం లేదు. సెప్టెంబర్ 25 నుంచే ప్రారంభమైన నిరసనలు ఇవాళ తీవ్రరూపం దాల్చాయి. ముఖ్యంగా దేశంలో నీటి, విద్యుత్ కొరత వల్ల ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత దేశంలో అవినీతి, పాలనలో వైఫల్యం, ప్రాథమిక సేవల్లో లోపాలు వంటి సమస్యలపై కూడా జెన్‌జీలు ప్రశ్నిస్తున్నారు. నేపాల్, మొరాకో, బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న జెన్‌జీ ఉద్యమాల తర్వాత చోటుచేసుకుంటున్న మరో పోరాటం ఇది. 2009లో ఆండ్రీ రజోయెలినా అధికారంలోకి రావడానికి మడగాస్కర్ సైనిక విభాగం క్యాప్సాట్ సపోర్టు ఇచ్చింది. ఇప్పుడు మాత్రం నిరసనకారుల పక్షాన నిలిచింది. నిరసనకారులపై కాల్పులు జరపకుండా వారితో కలిసి రాజధాని అంటానానారీవోలో ప్రదర్శనలో కూడా పాల్గొంది. ఆ విభాగం కొత్త సైన్యాధిపతిని కూడా నియమించింది. ఆ వెంటనే జెండార్మరీ (సైనిక పోలీసు విభాగం)లోని కొన్ని విభాగాలు కూడా నిరసనకారుల పక్షాన చేరాయి.

### ప్రెసిడెంట్ ఎక్కడ ?

అధ్యక్షుడు ఆండ్రీ రజోయెలినా మడగాస్కర్ దేశం విడిచి పారిపోయారని ప్రతిపక్ష నేత సిటెని రాండ్రియనసోలోనియైకో సహా పలువురు అధికారులు తెలిపారు. ఆండ్రీ రజోయెలినా ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో తెలియడం లేదు. ఆండ్రీ రజోయెలినా ఓ లైవ్ కార్యక్రమంలో తాజాగా కనపడి మాట్లాడారు. సెప్టెంబర్ చివరి నుంచి జరుగుతున్న హత్య,తిరుగుబాటు ప్రయత్నాల కారణంగా తాను “భద్రమైన ప్రదేశం”లో ఆశ్రయం తీసుకున్నానని చెప్పారు. కూప్ అంటే ప్రభుత్వాన్ని సైన్యం ద్వారా కూల్చడం. కొందరు సైనికాధికారులు, రాజకీయ నాయకులు తనను చంపాలని యత్నించారని, అందువల్ల తాను ప్రాణ రక్షణ కోసం వెనక్కు తగ్గానని తెలిపారు. “నా ప్రాణాన్ని రక్షించుకోవడం తప్ప వేరే మార్గం లేదు” అని అన్నారు.

# గూగుల్‌తో జతకట్టిన ఎయిర్‌టెల్




గూగుల్ తో ఎయిర్ టెల్ తొలిసారి జతకట్టింది. విశాఖపట్నంలోని ఏఐ హబ్ కోసం గూగుల్ ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనుంది. ఎయిర్‌టెల్, అదానీకన్నెక్స్ వంటివి ఏఐ హబ్ కోసం సహకారం అందిస్తాయి. ఎయిర్‌టెల్, గూగుల్ సంయుక్తంగా విశాఖపట్నంలో పర్పస్ బిల్ట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తాయి. అంతే కాకుండా గూగుల్ కొత్త అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్‌లను హోస్ట్ చేయడానికి అత్యాధునిక కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తాయి. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎయిర్‌టెల్ ఒక బలమైన ఇంట్రా సిటీ, ఇంటర్ సిటీ ఫైబర్ నెట్‌వర్క్‌ను కూడా సృష్టిస్తుంది. భారతీ ఎయిర్‌టెల్ లిమిటెడ్ వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ విట్టల్ మాట్లాడుతూ.. గూగుల్‌తో ఈ భాగస్వామ్యం భారతదేశ డిజిటల్ భవిష్యత్తులో ఒక నిర్ణయాత్మక క్షణం. ప్రపంచ స్థాయి ఏఐ మౌలిక సదుపాయాలను పెంచడానికి మేము సహకరిస్తామని అన్నారు. ఎయిర్‌టెల్‌తో కలిసి పనిచేస్తూ, మేము తదుపరి తరం ఏఐ సేవలను అందిస్తామని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ పేర్కొన్నారు. - మహా డెస్క్

# క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం లక్ష్యం

- అందరి అభిప్రాయాలు తీసుకుంటాం
- ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్
- డీసీసీల నియామక ప్రక్రియలో భాగంగా ఆదిలాబాద్ సమావేశానికి హాజరు
- సభకు అధ్యక్షత వహించిన కంది శ్రీనివాస రెడ్డి
- పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ శ్రేణులు






**ఆదిలాబాద్ మహా :**

కాంగ్రెస్ పార్టీ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే సంఘటన్ శ్రుజన్ అభయాన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. అందరు కలిసి గొప్పగా ఇక్డ కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారీ దాకా భారత్ జోడో యాత్ర చేపట్టి రాహుల్ గాంధీ చారిత్రాత్మక ఘట్టాన్నిఆవిష్కరించారన్నారు. రానున్న బీహార్ హర్యానా లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. మోదీ గత ఎన్నకలలో అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్నారని కాని కష్టం మీద 250 సీట్లు దాటాయన్నారు.నల్లధనాన్ని బయటికి తీస్తానని ప్రగల్భాలు పలికి కార్పోరేట్ల కు కోట్ల రుణాలు మాఫీ చేసారన్నారు . అన్నం పెట్టే అన్నదాతకు మాత్రం రుణ మాఫీ చేయలేదని విమర్శించారు 2004 లో కాంగ్రెస్ ఇక్కడ గెలిచిందని ఆ తర్వాత ఓటమికి నేతల మధ్య సఖ్యత లేకపోడమే అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కట్టుగా ఉంటే ఆదిలాబాద్ లో గత ఎన్నికలలో పార్టీ ఓడిపోయేదే కాదన్నారు. డీసీసీ అభ్యర్ధి నియామకం విషయంలో అందరి అభిప్రాయం తీసుకుంటామని తెలిపారు. ఎవర్ని నియమిస్తే బాగుంటుందో చెప్పాలని కోరారు. అనంతరం మండలం, బ్లాక్, తాలూకా లెవల్లో అధ్యక్షుల నియామకం చేపడతామన్నారు. కార్యక్రమానికి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీఅసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు.పార్టీని నమ్మకుని కష్టపడి పని చేస్తే తప్పకుండా గుర్తింపు వస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.అవకాశం రాలేదని నిరాశ పడవద్దని ఆలస్యమైనా తప్పకుండా గుర్తింపు దక్కుతుందన్నారు. డీసీసీ అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుందో నిర్మొహమాటంగా పరిశీలకులకు తమ అభిప్రాయం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘటన్ శ్రుజన్ అభియాన్ సమన్వయ కర్త గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాంభూపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ ,ఏఐసీసీ మెంబర్ నరేష్ జాదవ్ , బోథ్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి ఆడె గజేందర్,భూపెల్లి శ్రీధర్, గుడిపల్లి నగేష్, గంద్రత్ సుజాత, సాజిద్ ఖాన్ , సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలన

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ మహా;** జనగామ జిల్లా లోని పెంబర్తి గ్రామం వద్ద రూ.5 కోట్ల తో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనులను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎటువంటి రాజీ లేకుండా పనులు నాణ్యతా పరంగా చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ ఉన్నారు.




## కెహెచ్‌పీఎస్ ప్రధమ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి, మహా :** సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 17న జరుగు కార్మిక హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్ ను ఆ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రాష్ట్ర కల్లెం ప్రసాద్ తో పాటు నాయకులు మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా కల్లెం ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టలను రద్దుచేసి నాలుగు లేబర్ లు తీసుకురావడం వల్ల దేశ వ్యాప్తంగా 44 కోట్లమంది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల జీవితాలు ప్రమాదంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మనుస్మృతి పోలిన మోదీ కొత్త కోడ్ ల వల్ల కార్మికులు బిచ్చగాళ్లుగా మారుతున్నారని అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల JAC రాష్ట్ర నాయకులు సంగి క్రిష్టాఫర్,బాకారం లవణ్య, ఒగ్గిరాల సుజ్జి, కొండపురం శ్రీనివాస్, వన మల్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలి: జిల్లా కలెక్టర్



**బీబీనగర్, మహా:** భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను, క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు కార్యాలయంకి వచ్చిన దరఖాస్తుదారులను ఎందుకు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. జనన, మరణాల, ధృవీకరణ పత్రాలు, కుల ,ఆదాయ ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని ఆదేశించారు.. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వేగంగా క్లియర్ చేయాలి అన్నారు..సాదాబైనామ పరిష్కరానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ భూముల విషయం లో క్షేత్రస్థాయి లో పరిశీలించలన్నారు.

**సర్వేయర్ కు మోమో జారీ చేసిన కలెక్టర్..**

బీబీనగర్ మండలంలో సర్వే కోసం వచ్చిన దరఖాస్తు లు ఎక్కువగా ఉండటం, సర్వే చేయడానికి, ఎక్కువ సమయం తీసుకోవడం,సర్వే చేసినవాటీలో ఎక్కువ రిజెక్ట్ కావడం వంటివి తన దృష్టికి రావడం తో మెమో జారీ చేయమని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం పోషన్ అభియాన్ లో భాగంగా బీబీనగర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో పోషణమాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.. సరైన పోషణతో ఆరోగ్య వంతమైన రాష్ట్రాన్ని నిర్మించాలని ఉద్దేశంతో పోషణ మాంసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గర్భిణి స్త్రీ లు మంచి పౌష్టికాహారం తీసుకోవడం , రోజు యోగ , ధ్యానం చేయడం వల్ల తో సార్నా ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. దానివల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి అంగన్వాడీ సెంటర్ కి రోజు గర్భిణీ స్త్రీ లువచ్చి సెంటర్ లో ఇచ్చే బలమైన ఆహారం తీసుకోవాలి. మీకు పిల్లలు పుట్టిన తర్వాత కూడా పిల్లలకు ఇచ్చే బాలామృతం తినిపించడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి అంగన్ వాడి సెంటర్ లలో కనీసం 20 మంది పిల్లలు ఉండేలా చూడాలి. అంగన్వాడీ సెంటర్ పరిధిలో ఉండే ప్రతి చిన్నారి మన అంగన్వాడీలోకి వచ్చేలా చూడాలన్నారు. అనంతరంఎం ఎల్ ఎచ్ పి కి షోకాజ్ నోటీస్ జారీ జిల్లా కలెక్టర్... బీబీనగర్ మండలం గూడూరు పల్లె దవాఖాన ని ఆకస్మిక లో తాళం వేసి ఉండటంతో ఎం ఎల్ ఎచ్ పి కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం

**కార్యాలయాలా ముందు తాగి పడేసిన మద్యం బాటిల్స్**



**షాద్ నగర్, మహా:** మందుబాబులకు కేరాఫ్ గా మారింది షాద్నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణం. రాత్రి వేళలో ఎవరు పరివేక్షించకపోవడంతో మందుబాబులు యదేచ్ఛగా మద్యం సేవించి విచ్చలవిడిగా మద్యం బాటిల్స్ ను విసిరి వెళ్ళిపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూడా ఇక్కడే ఉన్నా మందుబాబులు ఏమాత్రం పట్టించుకోకుండా మద్యం సేవించి వెళ్ళిపోతున్నారు. ఉదయం వేళలో వాకింగ్ కు వచ్చే వారంతా తాగి పడేసిన మద్యం బాటిల్స్ ను చూసి ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణమా లేదా మందుబాబుల అడ్డానా అని ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజు ఎంతోమంది వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారని, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారికి ఇబ్బంది తలపించేలా మందుబాబులు మద్యం బాటిల్స్ వేసి వెళ్లిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. మందు బాబులు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో మద్యం సేవించకుండా నిఘా పెట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.



## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న రాజనాల

**వరంగల్ మహా;** ఏఐసీసీ ప్రతినిధి అవి జ్యోత్ పట్నాయక్ కు వరంగల్ జిల్లా సీనియర్ నేత రాజనాల శ్రీహరి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతూ తాను రాజకీయాల్లో ప్రజలకు, పార్టీకి సంబంధించిన ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకొని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకు వెళ్లానని ఆయనకు వివరించారు. ఇందుకు స్పందించిన ఏఐసిసి ప్రతినిధి సానుకూలంగా స్పందించి తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, రాజీవ్ యూత్ జిల్లా అధ్యక్షుడు సోలో, విజయ్ ఉన్నారు.

## భూముల పరిరక్షణ తన వంతు బాధ్యత

**బాధ్యతలు స్వీకరించిన గంటిల వెంకటేష్**

**రంగారెడ్డి జిల్లా మహా:** భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గంటీల వెంకటేష్ నియామకం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా, ఇబ్రహీంపట్నం మండలం, పోల్కంపల్లి గ్రామానికి చెందిన గంటీల వెంకటేష్ మంగళవారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తన మీద నమ్మకంతో భూముల పరిరక్షణ, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా తన వంతు బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి, మహా:** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డిలు ఆలేరు అభివృద్ధి,గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగతి పై చర్చించారు ఆలేరు అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలనువిజయవంతం చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను అభినందించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు రాబోయే ఎన్నికల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభ్యర్థులను గెలిపించాలని సిఎం ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు టికెట్ ఇచ్చి గెలిపించాలని కోరారు. సిఎంను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డిలు వున్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు




**రంగారెడ్డి జిల్లా మహా:** బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రామరావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య వింటేజ్ రీగల్ రెసిడెన్షియల్ నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా అధికారులు



**రాజేంద్రనగర్, మహా :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మూసి వాగుని ఆనుకొని ఆదిత్య వింటేజ్ రీగల్ రెసిడెన్షియల్లోనిర్మాణాలను నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి హైడ్రాధికారులు మంగళవారం సందర్శించారు. మీడియాకు లోపలికి అనుమతించలేదు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండిపేట్ గేట్లు ఎత్తడంతో నిర్మాణంలో ఉన్న ఆదిత్య వింటేజ్ రెసిడెన్షియల్ నిర్మాణంలోకి వరద నీరు వచ్చి చేరింది. ఆదిత్య వింటేజ్ నిర్మాణం బఫర్ జోన్ లో నిర్మిస్తున్నారని స్థానికులు సోషల్ మీడియాలో వస్తున్న కథనాలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వస్తున్నారా సమాచారంతో మీడియా హడావిడి చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ రాకపోవడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు హైడ్రాధికారులతో కలిసి బఫర్ జూన్లో నిర్మాణాలను పరిశీలించారు. ఎంతవరకు బఫర్ జోన్ వస్తుందని సమాచారం మీడియాకు వివరించకపోవడంతో పలు అనుమానాలు స్థానికులు వ్యక్తం చేశారు.



## మధుకర్ హత్యకేసును నిష్పక్షపాతంగా విచారించాలి

**బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో ఇటీవల జరిగిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మ హత్యకు కారణమైన వారిని ఇప్పటివరకు కూడా పోలీసులు అరెస్ట్ చేయలేదని, పోలీసులు నిష్పక్షపాతంగా హత్య కేసును విచారించి దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఆయన మాట్లాడుతూ హత్య కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆశ్రయమిచ్చి వారిని కాపాడుతున్నారని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ జరిపి మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిని అరెస్టు చేయాల్సిన పోలీసులు స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఒత్తిళ్ల మేరకు ఇప్పటివరకు నిందితుల పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా పోలీసులు మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ లోని పలు హోటల్స్ పై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీ




**గండిపే, మహా:** గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ లో మంగళవారం మున్సిపల్ అధికారులు,కార్పొరేషన్ లోని పలు హోటల్స్ పై ఆకస్మిక తనికీలు చేసారు. అనంతరం శుభ్రత ప్రమాణాలను పాటించని పలు హోటల్ యజమానులకు జరిమాన విధించడమే కాకుండా ఆహార శుభ్రత ప్రమాణలను తప్పకుండా పాటించాలన్నారు, లేని పక్షంలో హోటల్స్ ను సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## డిజిపి శివధర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పైళ్ల మల్లారెడ్డి

**వలిగొండ, మహా:** తెలంగాణ రాష్ట్ర నూతన DGP శివధర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పైళ్లమల్లా రెడ్డి వారి కుమారుడు పైళ్ళసాకేత్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



**వరంగల్ మహా;** బల్దియా వ్యాప్తం గా అన్ని డివిజన్ లలో వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత ఎలక్ట్రికల్ సిబ్బందిదేనని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు. మంగళవారం నక్కల గుట్ట లోగల సర్కిల్ కార్యాలయం లో ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది తో వీధి దీపాల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ఒక్కో ఎలక్ట్రికల్ సిబ్బందికి ఎన్ని సిసిఎంఎస్ బాక్స్ లు కేటాయించారని? వాటిలో ఎన్ని పని చేసే స్థితి లో ఉన్నాయని? ఎన్ని అచేతనం గా ఉన్నాయని సంబంధిత వివరాలను అడిగితెలుసుకున్నారు, వీధి దీపాల గురించి డివిజన్ వారిగా సమీక్షించిన కమిషనర్ ఎన్ని లైట్ లు పని చేస్తున్నాయి?ఎన్ని పని చేయడం లేదు? ఎన్ని మరమ్మతులకు వెళ్ళాయి? సంబంధింత వివరాలను అడిగి తెలుసుకున్నారు.వీధి దీపాలు సక్రమం గా పని చేయడానికి మనకు అవసరమైన సామాగ్రి (మెటీరియల్) ఏమిటి? తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ ల నుండి వీధి దీపాల గురించి ఫిర్యాదులు వస్తున్నాయని ఫీల్డ్ స్థాయి లో సిబ్బంది అందుబాటులో ఉండాలని వీధి దీపాలు వెలిగేలా చూడాలని సూర్యోదయం కాగానే వీధి దీపాలు బంద్ చేయాలని సూర్యాస్తమయం కాగానే వీధి దీపాలు వెలిగేలా చూడాలని క్షేత్ర స్థాయి సమస్యల పట్ల వేగం గా స్పందించి వీధి దీపాలు వెలిగేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ లు రవికుమార్, మాధవి లత, డిఈ కార్తీక్ రెడ్డి ఏఈలు సరిత నరేష్ పాల్గొన్నారు.



## డిజిపి శివధర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి, మహా:** తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) బి. శివధర్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిజిపికిప పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదం అందజేశారు.

## మంత్రాల నెపంతో లైంగిక దాడి

**ఆదిలాబాద్ మహా :** ప్రజల మూఢ నమ్మకాలను ఆసరాగా చేసుకుని దొంగ బాబాలు రెచ్చిపోతున్నారు. మంత్రాలతో రోగాలు నయం చేస్తామంటూ అందిన కాడికి దోచుకోవడమే కాకుండా అభం శుభం ఎరుగని అమాయక ఆడపిల్లల పై అత్యాచారానికి పాల్పడుతున్నారు. ఒంటరిగా వైద్యం చేయాలని తల్లిదండ్రులతో నమ్మబలికి ఓ మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడ్డాడు ఓ దుర్మార్గుడు. ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి. సునీల్ కుమార్ కథనం ప్రకారం ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలిక తరచూ అనారోగ్యానికి గురవుతూ ఉండటంతో, ఆమె స్నేహితురాలు తండ్రి షేక్ కలీం మంత్ర తంత్రాలు, తాయిత్తులతో నయం చేస్తానని నమ్మబలికి, బాధితురాలితో పాటు కుటుంబ సభ్యులను ఈనెల 9వ తేదీన నిర్మల్ జిల్లా సోన్ నది సమీపానికి తీసుకెళ్లి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి తిరిగి 11 వ తేదీన ఆదిలాబాద్ పట్టణంలోని బాధితురాలి నివాసానికి తీసుకొచ్చాడు. అదే రోజు రాత్రి నిందితుడు కలీం బాధితురాలి ఇంట్లోనే బస చేసి, పూర్తిగా నయం కావాలంటే రాత్రి ఒంటరిగా బాధితురాలితో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించాలని నమ్మబలికి కుటుంబ సభ్యులను వేరే గదిలో ఉంచి, నీ సమస్యలన్నీతొలగి పోతాయని బాధితురాలి పై లైంగికంగా వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయం కుటుంబ సభ్యులకు చెప్పితే వారిని చంపేస్తానని బెదిరించాడు. భయపడిన బాలిక మరుసటి రోజు ఉదయం తల్లిదండ్రులతో జరిగింది చెప్పింది. వెంటనే బాధితురాలి తల్లిదండ్రులు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. గాదిగూడ మండలం మారేగావ్ కు చెందిన నిందితుడు షేక్ కలీం మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి పాల్పడిన కారణంగా ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ప్రజలు మూఢ నమ్మకాలను పాటించినంత కాలం మోసగాళ్లు , దొంగబాబాలు పుట్టుకొస్తూనే ఉంటారు. మంత్రాలను, తంత్రాలను,బాబాలను నమ్మవద్దని ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న గుర్తింపు పొందిన వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇలాంటి వారి పట్ల ఎవరైనా మోసానికి గురైతే జిల్లా పోలీస్ యంత్రాంగానే నిర్భయంగా సంప్రదించవచ్చని తెలిపారు.

## మరింత తగ్గిన ఆల్టో కే10 ధర

# @ రూ.3.70 లక్షలు!



భారతదేశంలో ఎక్కువమంది మారుతి సుజుకి కార్లను కొనుగోలు చేస్తుంటారు. దీనికి కారణం మల్టిపుల్ మోడల్స్ ఉండటం, ధరలు కొంత తక్కువ కావడం. ఇందులో చెప్పుకోదగ్గ కారు.. దశాబ్దాల చరిత్ర కలిగిన మోడల్ మారుతి ఆల్టో కే10. జీఎస్టీ తగ్గింపు, పండుగ ఆఫర్స్ కలిసి రావడంతో దీని ధర ఇప్పుడు మరింత తగ్గిపోయింది. రూ. 4.23 లక్షల ధర వద్ద లభిస్తున్న మారుతి ఆల్టో కే10 బేస్ వేరియంట్ ఇప్పుడు రూ. 3.70 లక్షల ధరకే లభిస్తుంది. అంటే దీని ధర మునుపటి కంటే రూ. 53000 తక్కువ. టాప్ వేరియంట్ అయిన VXi Plus (O) AMT ధర ఇప్పుడు రూ. 64000 తగ్గి.. రూ. 5.45 లక్షలకు అందుబాటులో ఉంది. జీఎస్టీ 2.0 కంటే ముందు దీని ధర రూ. 6.09 లక్షలు (అన్ని ధరలు ఎక్స్‌షోరూమ్). మారుతి ఆల్టో కే10 మల్టిపుల్ వేరియంట్లలో అందుబాటులో ఉంది. కంపెనీ అన్ని వేరియంట్ల ధరలను.. కొత్త జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత తగ్గించింది. ఈ కారు చూడటానికి పరిమాణంలో కొంత చిన్నగా ఉన్నప్పటికీ.. మంచి డిజైన్, లేటెస్ట్ ఫీచర్స్ కలిగి రోజువారీ వినియోగానికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ కారణంగానే.. ఈ కారును చాలామంది ఇష్టపడి కొనుగోలు చేస్తుంటారు.

# మూడోసారి చంద్రశేఖరన్‌కే ఓటు

## టాటా ట్రస్ట్స్ సిఫారసు



**న్యూఢిల్లీ:** టాటా గ్రూప్ కంపెనీల ప్రమోటర్, ప్రధాన ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్‌కు చైర్మన్‌గా మూడోసారి ఎన్.చంద్రశేఖరన్ ఎంపిక కానున్నట్లు తెలుస్తోంది. ఇందుకు తాజాగా టాటా ట్రస్ట్స్ సిఫారసు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. టాటా సన్స్ ఈక్విటీ మూలధనంలో 66 శాతం వాటా కలిగిన టాటా ట్రస్ట్స్ బోర్డు నియామకాలు, పాలనా సంబంధ అంశాలలో రెండుగా చీలిపోయిన నేపథ్యంలో చంద్రశేఖరన్‌కు బాధ్యతలు అప్పగించనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. వివిధ దాతృత్వ ట్రస్టల సమాహారమైన టాటా ట్రస్ట్స్ చంద్రశేఖరన్‌వైపు ఎప్పుడు మొగ్గు చూపిందీ వెల్లడికానప్పటికీ దీనిపై టాటా సన్స్ స్పందనను గమనించవలసి ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

**గత వారం సమావేశంలో...**

టాటా ట్రస్ట్స్ గత వారం నిర్వహించిన బోర్డు సమావేశంలో సాధారణ అంశాలపైనే చర్చించినట్లు తెలుస్తోంది. 180 బిలియన్ డాలర్ల విలువైన వ్యాపార సామ్రాజ్యం కలిగిన టాటా సన్స్ కార్యకలాపాలకు విఘాతం కలగకుండా చూసే ఉద్దేశ్యంతో వివాదాస్పద అంశాల జోలికిపోలేదని సంబంధిత వర్గాలు తెలియజేశాయి. వెరసి మూడోసారి చైర్మన్‌గా చంద్రశేఖరన్‌కు బాధ్యతలు అప్పగించేందుకు సిఫారసు చేసినట్లు వెల్లడించాయి. దీనిపై టాటా సన్స్ బోర్డు నిర్ణయం తీసుకోవలసి ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే 65 ఏళ్ల వయసు దాటనున్న చంద్రశేఖరన్ ఎగ్జిక్యూటివ్‌గా పదవిని నిర్వహిస్తారా లేక టాటా గ్రూప్ నిబంధనల ప్రకారం నాన్‌ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు తీసుకుంటారా అనేది వేచిచూడవలసి ఉన్నట్లు ఆ వర్గాలు తెలియజేశాయి. 2022 ఫిబ్రవరిలో ఐదేళ్ల కాలానికి చైర్మన్‌గా చంద్రశేఖరన్‌ను రెండోసారి టాటా సన్స్ ఎంపిక చేసుకుంది. దీంతో 2027 ఫిబ్రవరివరకూ ఆయన బాధ్యతలు నిర్వహించనున్నారు. అయితే టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా కలిగిన షాపూర్‌జీ పల్లోంజీ కుటుంబం ఈ అంశంపై ఓటింగ్‌కు దూరంగా ఉండటం గమనార్హం! 2016 అక్టోబర్‌లో టాటా సన్స్‌లో చేరిన చంద్రశేఖరన్ 2017 జనవరిలో చైర్మన్‌గా ఎంపికయ్యారు. తదుపరి అప్పటి చైర్మన్ సైరస్ మిస్త్రీకి ఉద్వాసన పలికాక 2017 ఫిబ్రవరిలో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.



# తగ్గిన ఆహార ధరలు

**టోకు ద్రవ్యోల్బణం 0.13 శాతం**

**సెప్టెంబర్‌లో నమోదు**

**న్యూఢిల్లీ:** ఆహారోత్పత్తుల ధరలు, తయారీ వస్తువుల ధరలు శాంతించడంతో టోకు ద్రవ్యోల్బణం సెప్టెంబర్ మాసంలో 0.13 శాతానికి పరిమితమైంది. టోకు ధరల ఆధారిత సూచీ (డబ్ల్యూటీఐ) ఈ ఏడాది ఆగస్ట్‌లో 0.52 శాతంగా ఉంటే, గతేడాది సెప్టెంబర్‌లో 1.91 శాతంగా ఉండడం గమనార్హం. ఆహార వస్తువుల్లో మైనస్ 5.22 శాతం ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదైంది. ఆగస్ట్‌లో ఇది 3.06 శాతంగా ఉంది. ముఖ్యంగా కూరగాయల ధరలు తగ్గాయి. ఈ విభాగంలో మైనస్ 24.41 శాతం ప్రతికూల ద్రవ్యోల్బణం నెలకొంది. ఆగస్ట్‌లో ఇది 14.18 శాతంగా ఉంది. తయారీ వస్తువుల విభాగంలో 2.33 శాతానికి ద్రవ్యోల్బణం శాంతించింది. ఆగస్ట్‌లో ఇది 2.55 శాతంగా ఉంది. ఇంధనం, విద్యుత్ విభాగంలోనూ మైనస్ 2.58 శాతం ద్రవ్యోల్బణం నెలకొంది. ఆగస్ట్‌లో ఇది 3.17 శాతంగా ఉంది.

**కనిష్ట స్థాయిలోనే కొంత కాలం ..**

అంతర్జాతీయంగా కమోడిటీల ధరలు గణనీయంగా తగ్గడంతో, టోకు ద్రవ్యోల్బణం దీర్ఘకాలం పాటు కనిష్ట స్థాయిల్లోనే కొనసాగొచ్చని బార్క్‌లేస్ ఇండియా ముఖ్య ఆర్థికవేత్త ఆస్తా గుద్వాణీ అభిప్రాయపడ్డారు.

# మొబైల్ ఫోన్ల ఎగుమతులు.. రెట్టింపు




**న్యూఢిల్లీ:** మొబైల్ ఫోన్ల ఎగుమతులు సెప్టెంబర్ నెలలో జోరుగా సాగాయి. క్రితం ఏడాది ఇదే నెలతో పోల్చి చూస్తే 95 శాతం అధికంగా 1.8 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు నమోదైనట్టు ఇండియా సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) ప్రకటించింది. "సాధారణంగా ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో ఎగుమతులు స్తబ్దుగా ఉంటుంటాయి. ఉత్పత్తి, సీజన్ వారీ రవాణా పరిస్థితులు ఇందుకు కారణం. అయినప్పటికీ ఎగుమతులు పటిష్టంగా నమోదు కావడం అన్నది దేశీయంగా బలమైన ఎకోసిస్టమ్ (తయారీ) ఏర్పడినట్టు తెలియజేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు మొబైల్ ఫోన్ల ఎగుమతులు 13.5 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నాం. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఎగుమతులు 8.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంటే 60 శాతం అధిక ఎగుమతులు జరిగినట్టు తెలుస్తోంది. దేశ మొబైల్ ఫోన్ల పరిశ్రమ తయారీ, సామర్థ్యం, విశ్వసనీయతను పెంచుకుంటున్నట్టు అర్థమవుతోంది. అంతర్జాతీయంగా పోటీపడేందుకు ఇవి కీలక ఆయుధాలు"అని ఐసీఈఏ పేర్కొంది.

**అమెరికాకు మూడింతలు**

భారత్ నుంచి అమెరికా మార్కెట్‌కు ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో 9.4 బిలియన్ డాలర్ల మొబైల్ ఫోన్ల ఎగుమతులు జరిగాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో 3.1 బిలియన్ డాలర్ల ఎగుమతులతో పోల్చి చూస్తే మూడింతలయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో మొబైల్ ఫోన్ల ఎగుమతుల్లో 70 శాతం మేర (9.4 బిలియన్ డాలర్లు) అమెరికా మార్కెట్‌కే వెళ్లడం గమనార్హం. క్రితం ఏడాది ఇదే కాలంలో మొత్తం ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌కు వెళ్లిన మొత్తం 37 శాతంగా ఉంది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద (2025-26) మొబైల్ ఫోన్ల ఎగుమతులు 35 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని ఐసీఈఏ అంచనా వేసింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 24.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. "మొబైల్ ఫోన్ పరిశ్రమలో తదుపరి దశ వృద్ధి అన్నది ఇప్పటి వరకు సాధించిన సామర్థ్యాలు, పోటీతత్వాన్ని కొనసాగించడంపైనే ఆధారపడి ఉంటుంది. విడిభాగాల తయారీ ద్వారా మన సామర్థ్యాలను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉంది"అని ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మొహింద్రూ పేర్కొన్నారు.

# రత్నాభరణాల ఎగుమతులు సానుకూలమే..

- **కలిసొచ్చిన పండుగల డిమాండ్**
- **సెప్టెంబర్ నెలలో 25,737 కోట్లు**
- **ఆరు నెలల్లో 3 శాతం వృద్ధి**
- **అమెరికాకు 40 శాతం డౌన్**



**ముంబై:** అమెరికా నుంచి టారిఫ్ పరమైన సవాళ్లు నెలకొన్నప్పటికీ, పండగలు, వివాహ సీజన్ డిమాండ్ కలసిరావడంతో సెప్టెంబర్‌లో రత్నాభరణాల పరిశ్రమ మంచి పనితీరు సాధించింది. క్రితం ఏడాది ఇదే నెలతో పోల్చి చూస్తే 6.55 శాతం అధికంగా 2,914 మిలియన్ డాలర్ల (రూ.25,737 కోట్లు) మేర ఎగుమతులు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో ఎగుమతులు రూ.22,925 కోట్లుగా ఉన్నాయి. ఈ వివరాలను రత్నాభరణాల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల కాలంలో ఎగుమతులు క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు 3.66 శాతం పెరిగి 14.09 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో 13.60 బిలియన్ డాలర్ల మేర ఎగుమతులు జరిగాయి. 50 శాతం ప్రతీకార సుంకాల ఫలితంగా అమెరికాకు మాత్రం ఎగుమతులు గణనీయంగా తగ్గాయి. ఆరు నెలల కాలంలో యూఎస్‌కు ఎగుమతులు 40 శాతం క్షీణించి 2,770 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కట్ చేసిన, సానబెట్టిన వజ్రాల ఎగుమతులు అయితే 54 శాతం తగ్గి 1,175 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. భారత రత్నాభరణాల ఎగుమతులకు అమెరికా చాలా కాలం నుంచి కీలక మార్కెట్‌గా ఉండగా, ప్రతీకార సుంకాలతో ఈ పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది.

**బలమైన డిమాండ్ కొనసాగుతుంది..**

ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో కట్, పాలిష్ వజ్రాల ఎగుమతులు క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 6 శాతం మేర పెరిగి 1,368 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. బంగారం ఆభరణాల ఎగుమతులు 2.4 శాతం పెరిగి 1,092 మిలియన్ డాలర్లకు చేరాయి. "2025-26 మొదటి అర్ధభాగంలో పరిశ్రమ కోలుకుందన్న దానికి సంకేతాలు కనిపిస్తున్నాయి. కీలక మార్కెట్లు యూఏఈ, హాంగ్‌కాంగ్, యూకేలో రత్నాభరణాల ఉత్పత్తులకు డిమాండ్ బలపడింది. ఈ మార్కెట్లకు ఎగుమతులు స్థిరంగా పెరుగుతున్నాయి. రానున్న వివాహాల సీజన్ సమయంలో ప్రవాస భారతీయులు ఉన్న చోట డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. కనుక ఈ వృద్ధి మరో త్రైమాసికం పాటు స్థిరంగా కొనసాగుతుంది"అని జీజేఈపీసీ చైర్మన్ కిరీట్ భన్సాలీ తెలిపారు. అమెరికా మార్కెట్‌కు ఎగుమతి చేసే తయారీదారులు సమస్యలను ఎదుర్కొంటున్నందున ప్రభుత్వంతో సంప్రదింపులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ రంగం స్థిరత్వం కోసం ఉపశమన చర్యలను ఆశిస్తున్నట్టు తెలిపారు. ప్రభావిత కార్మికుల కుటుంబాలకు రాయితీపై రుణాలు, వ్యక్తిగత రుణాల పునరుద్ధరణ, ఒక్కో కుమార్తెకు రూ.1,000 చొప్పున విద్యా సాయం, ఆయుష్మాన్ భారత్ పథకం కింద కార్మికులను తాత్కాలికంగా చేర్చాలని కోరినట్టు చెప్పారు.



## విజయ్ టీవీకే పార్టీలో కీలక వ్యక్తులు తెలుగువారే




**చెన్నై:** సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు ఊరటనిచ్చేలా సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. కరూర్ తొక్కిసలాటపై దర్యాప్తు చేపట్టే బాధ్యతల్ని సీబీఐకి అప్పగించింది. ఆ దర్యాప్తును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని సుప్రీం నియమించింది. అయితే, విజయ్ ఇప్పటి వరకు నిర్వహించిన బహిరంగ సభల్లో అధికార, గత పాలకుల అవినీతిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో విజయకు మద్దతు ఎవరిస్తారు? విజయ్ మద్దతు ఎవరికుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో తమిళనాడు తెలుగు యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం విజయ్‌కు విశ్వాస పాత్రులుగా ఇద్దరు తెలుగు వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు. వారిలో ఒకరు తమిళనాడు తిరుచ్చికి చెందిన అధవ్ అర్జున్ రెడ్డి. ఈయన దేశంలో లాటరీ కింగ్ పేరు పేరొందిన మార్టిన్ అల్లుడే ఈ అర్జున్ రెడ్డి. ఎలక్టోరల్ బాండ్స్ కోసం రూ. 1318 కోట్లు ఇచ్చి దేశంలో అగ్రగామిగా నిలిచారు. గత ఎన్నికల్లో ఆయన డీఎంకేకి మద్దతు ఇచ్చారు. ఇంకొకరు ఆనంద్, విజయ్ ఫాన్స్ అసోసియేషన్ తరపున పుదుచ్చేరి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభకు ఎన్నికయ్యారు. వారిద్దరు విజయ్‌కు విశ్వాస పాత్రులుగా ఉంటూ టీవీకే కార్యక్రమాల్లో చురుగ్గా పాలుపంచుకుంటున్నారు. ఇక తాజా, సుప్రీంకోర్టు నిర్ణయంతో విజయ్ త్వరలో జిల్లాల పర్యటన ఉండనుందని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలతో విజయ్.. ఏఐఏడీఎంకే, బీజేపీతో పొత్తుపెట్టుకుంటారా? లేదంటే ప్రశాంత్ కిషోర్ సూచనలు మేరకు స్వతంత్రంగా ఎన్నికల బరిలోకి దిగతాడా? అన్నది తేలాలంటే కాలమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# ప్రైవేట్ బస్సులో చెలరేగిన మంటలు.. 12మంది సజీవ దహనం?




**జైసల్మేర్:** రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మంగళవారం (అక్టోబర్14)జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న ప్రైవేట్ బస్సులో మంటలు వ్యాపించారు. ఈ దుర్ఘటనలో 10 నుంచి 12 మంది ప్రయాణికులు సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. మిగిలిన ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. బస్సు ప్రమాద సమయంలో మొత్తం 57మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రైవేట్ ట్రావెల్ బస్సు జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వెళ్తుండగా మార్గం మధ్యలో బస్సు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో వేగంగా వ్యాపించిన మంటలు బస్సు మొత్తాన్ని అంటుకున్నాయి. ఈ ఘటనలో భయాందోళనకు గురైన ప్రయాణికులు తమ ప్రాణాల్ని కాపాడుకునేందుకు హాహాకారాలు చేస్తూ బస్సు నుంచి బయటకు దూకారు. ఆ సమయంలో బస్సులో ఉన్న పలురువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మిగిలిన ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బస్సు ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు బస్సు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. బస్సు నిర్వహణలో లోపం ఉందా? మంటలు ఎలా చెలరేగాయి? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఈ పెను ప్రమాదం ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు నిరంతర తనిఖీలు, తగిన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# అగ్రకులాల వాళ్లు వెళ్తుంటే.. ఇప్పటికీ లేచి నిలబడుతున్నారు!



ఓబీసీ రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని సమర్థించుకుంటూ.. ఈ వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో మధ్యప్రదేశ్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే 15,000 పేజీల ఆ అఫిడవిట్ ఆసక్తికర అంశాలనే పొందుపరిచింది. ప్రాచీన భారతంలో లేని కుల వివక్ష.. విదేశీ ఆక్రమణల కాలం నుంచే మొదలైందని, అది ఇప్పటికీ సమాజంలో కొనసాగుతోందంటూ ఉదాహరణలతో సహా అందులో ప్రస్తావించింది. మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం ఏప్రిల్ 21, 2021లో.. ఓబీసీ రిజర్వేషన్లను 14 శాతం నుంచి 27 శాతానికి పెంచింది. దీంతో మొత్తం రిజర్వేషన్లు 73 శాతానికి చేరాయి. అయితే ఇది రాజ్యాంగ విరుద్ధంగా 50% రిజర్వేషన్ పరిమితిని ఉల్లఘించేలా ఉందని(ఇంద్రా సాహ్నీ కేసు), ఈ నిర్ణయం రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నమేనని అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో రాజ్యాంగ పరిమితులు, సామాజిక న్యాయం మధ్య సమతుల్యతపై చర్చ మొదలైంది. ఈ లోపు.. నిశ్చయ సోనిర్బే అనే ఓబీసీ నేతతో పాటు ఎనిమిది మంది ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో అఫిడవిట్ దాఖలు చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తాజాగా.. ఆ అఫిడవిట్‌లో రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం సమర్థించుకుంది. ప్రాచీన భారతదేశం కులాల లేని, ప్రతిభ ఆధారిత సమాజంగా ఉండేదని అందులో ప్రముఖంగా పేర్కొంది. వేద కాలాన్ని సమానత్వ యుగంగా అభివర్ణిస్తూ.. విదేశీ ఆక్రమణల వల్ల కుల వివక్ష వచ్చిందని తెలిపింది. అదే సమయంలో, రైతులు, కళాకారులపై కుల ఆధారిత దోపిడీ వల్ల దేశ ఆర్థిక పతనం జరిగిందని పేర్కొంది. వర్గ వివక్ష ఇంకా కొనసాగుతోందని వాదించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వ శాఖల్లో 56% ఓబీసీ ఉద్యోగులు.. ఉన్నత కులాల వారు పక్కన నుంచి పోతుంటే ఇప్పటికీ లేచి నిలబడతారు అని ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ క్రమంలో.. దామోహ్‌లో జరిగిన ఓ ఘటనను ప్రముఖంగా ప్రస్తావించింది. ఓబీసీ కుష్వాహ్ వర్గానికి చెందిన ఓ యువకుడు, ఓ బ్రాహ్మణుడి ఏఐ ఇమేజ్ క్రియేట్ చేశాడని పాదాలు కడిగించి.. బలవంతంగా ఆ నీటిని తాగించారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో కేసు నమోదైంది కూడా. ఇలాంటి ఘటనలతో.. కుల వివక్ష సమాజంలో పేరుకుపోయిందనే విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం గుర్తించాలని విజ్ఞప్తి చేసింది. జాతి నిర్మాణంలో భాగంగానే.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే నినాదంతో.. ఓబీసీ రిజర్వేషన్లను పెంచామని అఫిడవిట్‌లో పేర్కొంది. ఇదే కాదు.. సుదీర్ఘమైన అఫిడవిట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ సైన్స్ యూనివర్సిటీ 2023లో గోప్యంగా నిర్వహించిన ఓ సర్వే వివరాలను పొందుపరిచింది. మధ్యప్రదేశ్ వ్యాప్తంగా 10 వేల గ్రామీణ కుటుంబాలను ఈ సర్వేలో భాగం చేశారు. ఇందులో 5,578 మంది అంటే 56 శాతం.. అగ్రవర్ణాల వాళ్లు తమ నుంచి గౌరవాన్ని ఆశిస్తున్నారని, ఆఖరికి వాళ్లు వెళ్తుంటే మంచంలో కూడా కూర్చోనివ్వరని.. లేచి నిలబడి గౌరవించాల్సిందేనని పేర్కొన్నారు. 3,397 కుటుంబాలు అంటరానితనం, అస్పృశ్యత కొనసాగుతున్నట్లు వెల్లడించారు. 3,763 కుటుంబాలు.. కలిసి భోజనం చేసేందుకు ఇతర కులాల వాళ్లు అంగీకరించరని తెలిపారు. చివరకు.. కులం కారణంగానే తమ ఇళ్లలో పూజలు నిర్వహించేందుకు పూజారులు ముందుకు రావడం లేదని 3,238 మంది తెలిపారు. ఓబీసీకి చెందిన సగం మహిళలు.. వ్యవసాయ కూలీలుగానో, కూలీ పనులు చేసుకుంటునో గడుపుతున్నారని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో OBCల జనాభా అత్యధికంగా ఉందని.. అయినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉన్నారని వాదించింది. అయితే ఈ అఫిడవిట్‌లో సాంకేతిక అంశాలు ఇంకా పరిశీలించాల్సి ఉందని పేర్కొంటూ సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టును సమయం కోరారు. దీనిపై ద్విసభ్య ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రోజువారీ విచారణకు అనుకూలమైన కేసు అని, వాయిదాలు వల్ల ప్రజలకు న్యాయం ఆలస్యం అవుతుందని తెలిపింది. అత్యంత ప్రాధాన్యత గల కేసుగా అభివర్ణిస్తూనే.. చివరకు నవంబర్ 9వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇదిలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించగా.. దానిని ఎత్తివేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఇటు మధ్యప్రదేశ్ రిజర్వేషన్ కోటా పిటిషన్ విచారణ కొనసాగుతుండడం గమనార్హం.


## కలెక్టర్, ఎమ్మెల్యేతో యువతి వాగ్వాదం



**తమిళనాడు:** 30 సంవత్సరాలుగా తమ ఆదీనంలోని భూమిని 60 సంవత్సరాల క్రితం మృతి చెందిన వ్యక్తి పేరిట పట్టా ఇవ్వడాన్ని తప్పుబడుతూ యువతి చంటి పాపతో వచ్చి కలెక్టర్ ప్రతాప్, ఎమ్మెల్యే వీజీ రాజేంద్రన్‌తో వాగ్వాదానికి దిగిన సంఘటన కలెక్టర్ కార్యాలయంలో కలకలం రేపింది. తిరువళ్లూరు జిల్లా విడయూర్ గ్రామానికి చెందిన గోవిందరాజ్‌కు అదే ప్రాంతంలో 30 సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. సంబంధిత పొలంలో గోవిందరాజ్ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గోవిందరాజ్ పొలానికి సమీపంలోనే కుళ్లప్పరెడ్డి కుమారుడు ఏలుమలై, గోవిందరాజ్ సోదరుడు నాగరత్నంకు చెందిన వ్యవసాయ పొలం ఉంది. కుళ్లప్పరెడ్డి సుమారు 60 సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఈ క్రమంలో గత మూడు సంవత్సరాల క్రితం గోవిందరాజ్ అధీనంలోని వ్యవసాయ పొలాన్ని కుళ్లప్పరెడ్డి పేరిట పట్టాను నాగరత్నం మార్చినట్టు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న గోవిందరాజ్ కుమార్తె అనిత పట్టా మార్పిడిపై గత రెండు సంవత్సరాలుగా వినతిపత్రాలు ఇస్తోంది. అయితే ఇంత వరకు ఫలితం లేదు. దీంతో సోమవారం ఉదయం గ్రీవెన్స్‌డేలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతాప్, తిరువళ్లూరు ఎమ్మెల్యే వీజీ రాజేంద్రన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంపై తక్షణం విచారణ చేయాలని కలెక్టర్ ఆర్డీఓ రవిచంద్రన్‌ను ఆదేశించారు. అయితే కలెక్టర్ ఆదేశాలపై యువతి వాగ్వాదానికి దిగింది. ఇప్పటి వరకు 9 సార్లు వినతి పత్రం ఇచ్చామని, వినతి పత్రం ఇచ్చిన ప్రతి సారీ విచారణ అంటూనే కాలం వెల్లదీస్తున్నారని ఆరోపించింది. న్యాయం జరిగేది ఎప్పుడూ అంటూ గట్టిగా కేకలు వేయడంతో గ్రీవెన్స్ హాలు నిశ్శబ్దంగా మారిపోయింది. తనకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని తేల్చి చెప్పడంతో కలెక్టర్ యువతిని సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులను పిలిపించి యువతిని బయటకు పంపారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | బుధవారం, హైదరాబాద్ | 15-10-2025

# రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను: మమిత బైజు



''డ్యూడ్' సినిమాలోని కొన్ని భావోద్వేగమైన సన్నివేశాలు నాకు సవాల్‌గా అనిపించాయి. ఆ సన్నివేశాల కోసం నేను రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. అలా చేయడం నాకు సవాల్‌గా, ఉత్సాహంగా అనిపించింది'' అని హీరోయిన్ మమిత బైజు తెలి పారు. ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు జంటగా శరత్ కుమార్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'డ్యూడ్'. కీర్తీశ్వరన్ దర్శకత్వంలో మైత్రీ మూవీపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న రిలీజ్ అవుతోంది. మమిత బైజు మాట్లాడుతూ- ''డ్యూడ్'లో నేను చేసిన కురల్ పాత్రకు చాలా ప్రాధాన్యం ఉంది. ఇప్పటి వరకు నేను అలాంటి పాత్ర చేయలేదు. ఈ సినిమాని కీర్తీశ్వరన్ అద్భుతంగా తీశారు. ప్రదీప్ రంగనాథ్ సెట్స్‌లో చాలా హెల్ప్ ఫుల్‌గా ఉంటారు. శరత్ కుమార్‌గారి లాంటి సినియర్‌తో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. సాయి అభ్యంకర్ మ్యూజిక్ మా సినిమాకి బిగ్ ఎసెట్. నవీన్ , రవిశంకర్‌గార్లు చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్. సినిమాని చాలా గ్రాండ్‌గా తీశారు. మా చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది'' అన్నారు.

# అబ్బాయిగారు 60 ప్లస్



హీరో వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా తెరకెక్కుతోంది. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. వెంకటేశ్ కెరీర్‌లోని ఈ 77వ సినిమాకు 'ఆనంద నిలయం, వెంకటరమణ కేరాఫ్ ఆనందనిలయం'.. వంటి టైటిల్స్‌ను మేకర్స్ అనుకుంటున్నారనే ప్రచారం సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ సినిమాకు 'అబ్బాయిగారు 60 ప్లస్' అనే టైటిల్‌ను కూడా యూనిట్ పరిశీలిస్తోందనే టాక్ తెరపైకి వచ్చింది. వెంకటేశ్ కెరీర్‌లో ఆల్రెడీ 'అబ్బాయి గారు' అనే సూపర్‌హిట్ ఫిల్మ్ ఉండటం, త్రివిక్రమ్ సినిమాల టైటిల్స్ ఎక్కువగా 'అ, ఆ' అక్షరాలతో మొదలయ్యే సంప్రదాయం ఉండటంతో 'అబ్బాయిగారు 60 ప్లస్' ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాలు ఇండస్ట్రీ సర్కిల్స్‌లో వినిపిస్తున్నాయి. ఈ సినిమాని వచ్చే ఏడాది వేసవి సందర్భంగా రిలీజ్ చేయాలనుకుంటున్నారు. వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన బ్లాక్ బస్టర్ సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. మీనాక్షీ చౌదరి, ఐశ్వర్యా రాజేష్ హీరోయిన్లుగా నటించారు. 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజై, సూపర్ హిట్ అయింది. కాగా, ఈ సినిమాని హిందీలో రీమేక్ చేయాలని 'దిల్' రాజు ప్రయత్నాలు చేస్తున్నారట. ఇందులో అక్షయ్ కుమార్ హీరోగా నటించనున్నారనే ప్రచారం జరుగుతోంది. పూర్తి వివరాలపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది.

# పేరుకే హారర్ సినిమా.. కానీ అన్నీ ఐటమ్ సాంగ్సే


రష్మిక హీరోయిన్‌గా చేస్తున్న లేటెస్ట్ హిందీ సినిమా 'థామా'. 'స్త్రీ' యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త మూవీ ఇది. అక్టోబరు 21న హిందీతో పాటు తెలుగులోనూ రిలీజ్ కానుంది. ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ చేయగా పర్లేదనిపించే రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ చిత్రంలో పాటలు మాత్రం ప్రతిదీ ఐటమ్ సాంగే అనిపిస్తుంది. తాజాగా రిలీజైన సాంగ్‌లో అయితే 51 ఏళ్ల బ్యూటీ అదిరిపోయే స్టెప్పులేయడం విశేషం. 'థామా' నుంచి తాజాగా 'పా*యిజన్ బేబీ' అనే వీడియో సాంగ్ రిలీజ్ చేశారు. ఇది కూడా పార్టీ నేపథ్యంగా సాగే గీతం అర్థమవుతోంది. తొలుత మలైకా అరోరా గ్లామరస్‌గా కనిపిస్తూ స్టెప్పులేయగా, చివరలో రష్మిక కూడా మలైకతో కలిసి డ్యాన్స్ చేసింది. ఇదే కాదు గతంలో 'దిల్‌బర్' అంటూ సాగే మరో పాట రిలీజ్ చేశారు. ఇందులో నోరా ఫతేహి డ్యాన్స్ చేసింది. ఇది ఐటమ్ సాంగ్. అంతకుముందు రష్మిక పాట కూడా చూడటానికి ఐటమ్ సాంగ్‌లానే అనిపిస్తుంది. చూస్తుంటే సినిమాలో కామెడీతో పాటు ఐటమ్ గీతాలు చాలానే ఉన్నాయి!





# శ్రద్ధాకపూర్ ఫాంటసీ సినిమా.. డైరెక్టర్ ఎవరో తెలుసా..?

బాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో శ్రద్ధాకపూర్ ఒకరు. ఈ భామ హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో నటించిన స్త్రీ 2 బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. స్క్రిప్టుల ఎంపికలో ఆచితూచి వ్యవహరించే ఈ భామకు సంబంధించిన కొత్త వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. శ్రద్ధాకపూర్ ఈ సారి ఫాంటసీ సినిమాకు ఒకే చెప్పిందట. పహడ్‌పంగిర టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రహి అనిల్ బర్వే దర్శకత్వం వహించనున్నాడు. ఫెమినిజం బ్యాక్ డ్రాప్ స్టోరీతో రాబోతున్న ఈ చిత్రాన్ని ఏక్తాకపూర్ తెరకెక్కించనుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. పురాణం, జానపద కథల నేపథ్యంలో సాగే ఫాంటసీ నేపథ్య కథ అట. ఇండియన్ సినిమాలో ఉన్న బెస్ట్ హార్రర్ థ్రిల్లర్ ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది Tumbbad. తాజా టాక్ ప్రకారం రహి అనిల్ ఈ చిత్రాన్ని తుంబాడ్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కించాలని అనుకున్నాడట. అయితే యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ సోహమ్ షాతో వచ్చిన విబేధాల కారణంగా ఈ ఆలోచన నుంచి విరమించుకున్నాడని బీటౌన్ సర్కిల్ సమాచారం. మరి పహడ్‌పంగిరకు సంబంధించి శ్రద్ధాకపూర్ టీం నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.






# డిఫరెంట్ లుక్‌లో శ్రీలీల..



యంగ్ సెన్సేషన్ శ్రీలీల.. ఈ ఏడాది 'రాబిన్‌హుడ్', 'జూనియర్' సినిమాలతో వచ్చింది. కానీ ఈ రెండు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలయ్యాయి. ఈనెల 31న 'మాస్ జాతర' మూవీతో రానుంది. దీనిపై పెద్దగా అంచనాలైతే లేవు. ఇవి కాకుండా తెలుగు, తమిళ, హిందీలో తలో చిత్రం చేస్తోంది. ఇప్పుడు ఇన్ స్టాలో కొత్తగా ఓ ఫొటో పోస్ట్ చేసింది. ఇప్పుడిది ఏంటా అనే క్వశ్చన్ మార్క్‌గా మారింది. 'ఏజెంట్ మిర్చి'గా శ్రీలీల.. అక్టోబరు 19న ప్రకటన రానుందని చెబుతూ ఓ ఫొటోని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో గ్లామరస్‌గా రఫ్ అండ్ టఫ్ లుక్‌లో కనిపించింది. క్యాప్షన్ చూస్తుంటే ఇదేదో హిందీ ప్రాజెక్టులా అనిపిస్తుంది.

అయితే అది సినిమానా లేదా వెబ్ సిరీస్ అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇవేం కాకుండా యాడ్ లాంటిది అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇకపోతే శ్రీలీల ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్', శివకార్తికేయన్ 'పరాశక్తి', కార్తిక్ ఆర్యన్‌తో ఓ రొమాంటిక్ సినిమా చేస్తోంది. ఇండస్ట్రీలో ఈ బ్యూటీ నిలబడాలంటే ఇవి కచ్చితంగా హిట్ కావాల్సిన పరిస్థితి. ఎందుకంటే హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన వరస చిత్రాల్లో నటించింది. కాకపోతే 'ధమాకా', 'భగవంత్ కేసరి'తో పాటు 'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ తప్పితే మిగతావి ఏవి ఉపయోగపడలేదు. ఇప్పుడు చేస్తున్న మూవీస్‌పై కాస్త బజ్ ఉంది. మరి శ్రీలీల లక్ ఏమవుతుందో చూడాలి?

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com